# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 462 ఎడిటర్ : బజ్జుర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, గురువారం.11.09.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875



## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


## బుధవారంరోజు ఢిల్లీలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డితో కలిసి రక్షణ శాఖ మంత్రి శ్రీ రాజ్‌నాథ్ సింగ్ తో భేటీ అయిన మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 10**


గాంధీ సరోవర్ ప్రాజెక్టుకు 98.20 ఎకరాల రక్షణ శాఖ భూములు తెలంగాణ ప్రభుత్వానికి బదలాయించాలని కోరిన సీఎం రేవంత్ రెడ్డి మూసీ – ఈసా నదుల సంగమ సమీపంలో గాంధీ సర్కిల్ ఆఫ్ యూనిటీ నిర్మాణాన్ని చేపట్టనున్నట్లు తెలియజేశారు. జాతీయ సమైక్యత. గాంధేయ విలువలకు సంకేతంగా గాంధీ సరోవర్ ప్రాజెక్ట్ నిలుస్తుందని కేంద్ర మంత్రికి వివరించారు. వారితో పాటు ఎంపీలు కడియం కావ్య,చామల కిరణ్ కుమార్ రెడ్డి ఉన్నారు...

## కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో సీఎం రేవంత్ భేటీ

ఆర్ ఆర్ ఆర్ పనులకు అనుమతులు ఇప్పించాలని వినతి

ఫ్యూచర్ సిటీ-అమరావతి-బందర్ పోర్టు వరకు.

12 వరుసల గ్రీన్‌ఫీల్డ్ రహదారి మంజూరు చేయాలని వినతి



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 10**

హైదరాబాద్–మంచిర్యాల మధ్య జాతీయ రహదారి.. రావిర్యాల–మన్ననూర్ గ్రీన్‌ఫీల్డ్ రోడ్డు కోసం వినతి మన్ననూర్–శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్ కోసం వినతి

## "జీరో జీఎస్టీ – పేదల గుండెకాయ, దేశం గుండెల్లో గర్జన"

### ఊపిరి ఆగినా పోరాటం ఆగదు - చుంచు కుమార్

**హైదరాబాద్, నివాస్ న్యూస్ సెప్టెంబర్ 10**

"జీరో జీఎస్టీపై నోరు మెదపని కేంద్ర ప్రభుత్వం – పేదల ఆకలి చావులు, కన్నీళ్లు కనిపించలేదా?" అంటూ ఆవేదన వ్యక్తం చేశారు ప్రజాధర్మ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు చుంచు కుమార్. పేదలు చెమటోడ్చి కష్టపడ్డా, కనీసం పౌష్టికాహారం తినలేక, నాణ్యమైన వైద్యం పొందలేక ప్రాణాలు కోల్పోతున్నారని ఎన్నో నివేదికలు రుజువు చేస్తున్నా, జీరో జీఎస్టీపై కేంద్ర ప్రభుత్వం ఇప్పటికీ స్పందించకపోవడం దారుణమని ఆయన విమర్శించారు. "జీరో జీఎస్టీ అనేది విలాసవంతుల కోసం కాదు. ఒక పూట గడవని కుటుంబాల కోసం, నిత్యావసర వస్తువులపై తప్పనిసరిగా అమలు చేయాల్సిన ప్రాణహక్కు" అని ఆయన స్పష్టం చేశారు.

వేమన – శ్రీశ్రీ పదాల ప్రతిధ్వని

"నిన్ను నువ్వు గెలిచినవాడే నిజమైన వీరుడు" – వేమన

"మహా ప్రజాస్వామ్యం రాకముందే, చెమట చుక్కలతో చరిత్ర రాసింది రైతు" – శ్రీశ్రీ

ఈ పదాలను గుర్తు చేస్తూ చుంచు కుమార్ అన్నారు:

"జీరో జీఎస్టీ సాధించే వరకు ఊపిరి పోయినా వెనుకాడను. నేను పుట్టింది వీరవనితలు సమ్మక్క – సారక్క, రుద్రమదేవి, చాకలి ఐలమ్మ, కాళోజీ వంటి మహనీయులు వెలుగునింపిన గడ్డపై. ప్రాణత్యాగానికైనా సిద్ధంగా ఉన్నాను."

ఈ వ్యాఖ్యలు యావత్ దేశమంతటా ఆలోచన రేకెత్తిస్తున్నాయని, కేంద్రంపై ఒత్తిడి పెరుగుతుందని ఆయన స్పష్టం చేశారు.

కేంద్రంపై తీవ్ర విమర్శలు

విద్యార్థులు, మేధావులు, సోషల్ మీడియాలో ప్రజలు పెద్ద ఎత్తున మద్దతు తెలుపుతున్నా, బీజేపీ నేతలు ఒక్క మాట కూడా మాట్లాడకపోవడం ప్రజాస్వామ్య అవమానమని చుంచు కుమార్ విమర్శించారు.



"నిజంగా ప్రజల పట్ల మమకారం ఉంటే, ఐదు లక్షల లోపు ఆదాయ కుటుంబాలకు వెంటనే జీరో జీఎస్టీ అమలు చేస్తారు. పేదల గుండెల్లో వెలుగు నింపేలా జీవో తేవాలి" అని ఆయన డిమాండ్ చేశారు.

ఐలమ్మ – రుద్రమదేవి స్ఫూర్తి

"చాకలి ఐలమ్మ రైతాంగానికి ప్రాణం పోసింది, రుద్రమదేవి ధైర్యం తెలంగాణను నిలబెట్టింది. నేడు అదే స్ఫూర్తితో జీరో జీఎస్టీ కోసం నేను పోరాటం చేస్తున్నాను" అని ఆయన గర్జించారు.

పోరాటానికి పిలుపు

"జీరో జీఎస్టీ కోసం చేస్తున్న ఈ ఉద్యమం ఒక వ్యక్తి కోసం కాదు – యావత్ పేదల కోసం. విద్యార్థులు, మేధావులు, ప్రజాసంఘాలు, ప్రతి పౌరుడు ఈ పోరాటానికి వత్తాసు పలకాలి. జీరో జీఎస్టీ వచ్చేవరకు ఈ పోరాటం ఆగదు" అని ఆయన స్పష్టం చేశారు.

## బైపాస్ లో పొంగి పొర్లుతున్న మురికి కాలువ

సంక్షేమ వసతి గృహాల ముందు అస్తవ్యస్తంగా వ్యర్థాలు,

పట్టించుకోని మునిసిపల్ కార్పొరేషన్,

బీసీ, ఎస్సీ వసతి గృహాల ముందు మురికి కంపు పట్టించుకోని పాలకవర్గం,

వసతి గృహాల ముందు డ్రైనేజీ కాలవను వెంటనే నిర్మించాలి,

తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్,

రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దామల సత్యం,





**నివాస్ న్యూస్// ఖమ్మం ప్రతినిధి //**

ఖమ్మం బైపాస్ రోడ్ లో సాంఘిక సంక్షేమ వసతి గృహాల పక్కన డ్రైనేజీ కాలువ వెళ్లిపోతుంది కానీ కార్పొరేషన్ లో ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన ఇంతవరకు డ్రైనేజీ కాలువను శుభ్రం చేసింది లేదు మరమ్మతులు చేసింది లేదు చిన్న చిన్న వర్షాలకు పొరలు పొంగిపోతున్నది అక్కడ వసతి గృహ విద్యార్థులకు ఇబ్బందికరంగా మారి వ్యాధులు సోకే విధంగా ఉంటుంది కాబట్టి మురికి కాలువను శుభ్రం చేసి కల్వర్టు కట్టే విధంగా మనమతులు చేయాలని తెలంగాణ సోషలి స్టూడెంట్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తెలిపారు ఇప్పటికైనా కార్పొరేషన్ అధికారులు లు మేల్కొని వసతి గృహ విద్యార్థులు ఉండే ప్రదేశాన్ని శుభ్రంగా ఉంచాలని కాలువమరుపతులు చేపట్టి వారికి ఎలాంటి వ్యాధులు సగకుండా తగు చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేసినారు,









## రాబోయే రోజుల్లో భారత్ తో చర్చలు ఉంటాయని డోనాల్డ్ ట్రంప్



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 10**

రాబోయే రోజుల్లో సుంకాల విషయంలో భారత్‌తో చర్చలు ఉంటాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన సోషల్ మీడియా ప్లాట్‌ఫారం 'ట్రూత్'లో ప్రకటించారు. దీనిపై ప్రధాని మోదీ సానుకూలంగా స్పందించారు. 'భారత్– అమెరికా సన్నిహిత మిత్రులు. సహ భాగస్వాములు. మా మధ్య జరిగే వాణిజ్య చర్చలు భారత్–అమెరికాల భాగస్వామ్య అపరిమిత సామర్థ్యాన్ని పెంపొందించేందుకు మార్గాన్ని సుగమం చేస్తాయని నమ్ముతున్నాను. ఈ చర్చలను వీలైనంత త్వరగా ముగించడానికి మా బృందాలు కృషి చేస్తున్నాయి. అధ్యక్షుడు ట్రంప్‌తో మాట్లాడేందుకు నేను కూడా ఎదురు చూస్తున్నాను. మా రెండు దేశాల ప్రజలకు మరింత సుసంపన్నమైన భవిష్యత్తును అందించేందుకు మేము కలిసి పని చేస్తాం' అని అన్నారు.


## అనంతపురం వైసీపీ ఉనికి కోల్పోతుంది.

ఫేక్ రాజకీయాలతో మోసం చేయాలని వైసీపీ చూస్తోంది.

వైసీపీ పార్టీ ఆఫీసు మూసుకొని, సోషల్‌మీడియా ఆఫీసులు తెరిచారు.

ఎన్నికల సమయంలో సిద్ధం, సిద్ధం అని ఎగిరిపడ్డారు.

ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తామని అంటున్నారు సీఎం చంద్రబాబు.



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 10**

వైఎస్ జగన్‌కు సీఎం చంద్రబాబు కౌంటర్ మెడికల్ కాలేజీ అంటే ఏంటో తెలుసా భూమి ఇవ్వగానే అది మెడికల్ కాలేజీ అయిపోదు–చంద్రబాబు 17 మెడికల్ కాలేజీలు ఉంటే.. ఒక్కటే పూర్తయ్యింది గత పాలకులు మెడికల్ కాలేజీలకు పునాదులేసి వదిలేశారు అందుకే మా హయాంలో పీపీపీ విధానం తీసుకొచ్చాం మెడికల్ కాలేజీలపై అసెంబ్లీలో చర్చకు రావాలి ఎస్సీ వర్గీకరణ అమలు చేసిన ఘనత మాదే–చంద్రబాబు వైసీపీ ఉనికి కోల్పోతోంది–చంద్రబాబు వైసిపి ఆఫీసులు మూసేసి సోషల్ మీడియా ప్రచారం చేస్తోంది ప్రతిపక్ష హోదా ఇవ్వాల్సింది ప్రజలు..మేం కాదు వైసీపీ నేతలకు అసెంబ్లీకి వచ్చి చర్చించే దమ్ముందా అసెంబ్లీకిరాకుండా రప్పారప్పా అంటూ రంకెలేస్తున్నారు ఇక్కడ ఉన్నది, సి బి ఎన్ పవన్ కల్యాణ్..బెదిరింపులకు భయపడం ఒంటిమిట్ట, పులివెందులలో ప్రజలు మీ బెండు తీశారు హింసా రాజకీయాలకు పాల్పడితే చూస్తూ ఊరుకోం–చంద్రబాబు

## నేపాల్‌లో చిక్కుకున్న మంగళగిరి వాసులు

మంగళగిరి :నివాస్ న్యూస్ ప్రతినిధి మంగళగిరి పట్టణానికి చెందిన 8 మంది నేపాల్‌లో ఉన్నారు. ఈనెల 1వ తేదీ నుండి 14వ తేదీ వరకు ముక్తినాథ్ యాత్ర సందర్భంగా వారు గతనెల 31వ తేదీ రాత్రి బయలుదేరి వెళ్లారు. భారతదేశంలో కాశి, ఇతర దేవాలయాలను సందర్శించడానికి వెళ్లి చివరకు నేపాల్‌లోని ఖాట్మండుకు చేరారు. అక్కడ ఆందోళనలు తీవ్రంగా ఉండటంతో చిక్కుకుపోయారు. వీరితో మంత్రినారాలోకేష్ వీడియో కాల్ ద్వారా మాట్లాడారు. వారిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ క్షేమంగా ఇంటికితీసుకొచ్చే బాధ్యతను ఏపీఎంఎస్ ఐడీసీ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావుకు మంత్రి లోకేష్ అప్పజెప్పారు. నేపాల్‌లో చిక్కుకున్నవారిలో మాచర్ల హేమ సుందర్‌రావ్, వెంకట నాగకుమారి,దామర్ల శివరామకృష్ణ, నాగలక్ష్మి, చింతక్రింది కేంద్ర ప్రసాద్, పద్మావతి, గోలి వరదరాజు,ఆయన భార్య ఖాట్మండులో ఉన్నారు.ఈనెల 8న వీరంతా ఖాట్మండుకు చేరారు. ఆందోళనల సందర్భంగా తమ కళ్లెదుటే లూటీలు,దాడులు జరుగుతున్నాయని వారు తెలిపారు.తాము ఒక లాడ్జిలో క్షేమంగా ఉన్నట్లుగా తెలిపారు.గురువారంఉదయంఅక్కడ నుండి బస్సులో బయలుదేరడానికి ప్రయత్నిస్తున్నట్లు వారి బంధువులు తెలిపారు.

# ప్రశ్నించు తల్లే స్వాతంత్ర్యం తెస్తుంది

### వీరనారి చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి
### భూస్వామ్య దమనంపై తిరుగుబాటుకు గుర్తమ్మ
### చుంచు కుమార్ ప్రజాధర్మ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు

హైదరాబాద్ ప్రతినిధి నివాస్ న్యూస్ సెప్టెంబర్ 10

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి నాంది పలికిన వీరనారి చాకలి ఐలమ్మ.

ఆమె చేసిన పోరాటం కేవలం దేశముఖ్‌లను కుదిపేయడమే కాదు – ప్రపంచవ్యాప్తంగా పీడిత జనులకు స్ఫూర్తిగా నిలిచింది.

భూమి పంచాయితీ వ్యవస్థలో మార్పుకు దారి తీసిన సామాన

జీవన ప్రయాణం

రాయపర్తి మండలం, కిష్టాపుర గ్రామంలో పుట్టింది.

పేదరికమే ఆయుధం, కష్టమే ఆశ్రయం.

భర్త దరయ్య, అన్నయ్యలు సోమయ్య – ఉచ్చయ్యలతో చెమట చిందించి పొలాలు దున్నింది.

కొండలరావు భూమిలో తన స్వేదంతో పంట పండించింది.

కానీ ఆ భూమిని భూస్వాములు "మా సొత్తు" అని దోపిడీ చేయాలనుకున్నారు.

ఐలమ్మను కూలదోసి భూమి లాక్కోవాలన్న హంకారమే చివరికి తిరుగుబాటుకు నాంది పలికింది.

తిరుగుబాటు బీజం

ఒక రోజు దేశముఖ్ గూండాలు ఆమె పొలంలో పంట తీయనివ్వకుండా అడ్డుకున్నారు.

అప్పుడు ఐలమ్మ ధైర్యంగా లేచి నిలబడి అరిచింది –

"ఈ భూమి నా చెమటతో పండింది. దీన్ని ఎవరు ఆపలేరు."

కొంగు నడుముకు చీర కట్టి, చేతిలో జెండా పట్టి నిలిచిన ఆమెను చూసి గ్రామస్తులందరూ ఒకటయ్యారు.

దేశముఖ్ గుండాలు గడగడలాడి వెనక్కి తగ్గక తప్పలేదు.

జైలు – కుట్రలు

1946లో పాలకుర్తి మహాశివరాత్రి సభలో దేశముఖ్ గూండాలు కమ్యూనిస్టులపై దాడి చేశారు.

ఆ తర్వాత ఐలమ్మపై తప్పుడు కేసు పెట్టి జైలుకు పంపించారు.

భర్త దరయ్య, అన్నయ్యలు జైలులో ఉండగా – ఐలమ్మ ఒంటరిగా కుటుంబాన్ని



నిలబెట్టింది.

ఒక చేత్తో ఇంటిని, మరొక చేత్తో పోరాటాన్ని నడిపించింది.

ప్రజా చరిత్రలో నిలిచిన పేరు

ఐలమ్మ 50 ఏళ్లకే బంధ్య వృద్ధాప్యంలో కన్నుమూసింది.

పాటకుట్లలో స్మారక స్థూపం నిర్మించారు.

2013లో వామపక్షాల కృషితో ఆమె కాంస్య విగ్రహం ఆవిష్కరించారు.

ప్రభుత్వం ప్రతి సంవత్సరం అధికారికంగా ఆమె వర్ధంతిని నిర్వహిస్తోంది.

నేటి తరానికి స్ఫూర్తి

ఐలమ్మ ధైర్యం వల్లే వేల ఎకరాల భూమి పేదలకు చేరింది.

ఆమె పోరాటమే తెలంగాణ రైతాంగ ఉద్యమ చరిత్రను శాశ్వతంగా మార్చింది.


ప్రజా ధర్మ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు చుంచు కుమార్ మాట్లాడుతూ:

"ఒక్క ఐలమ్మ పేరు వినగానే రాజకార్ల గుండెల్లో రైలు పరిగెత్తేది. అలాంటి స్త్రీ ఒక్కొక్క గ్రామంలో ఉంటే, సమాజం బానిసత్వం నుంచి విముక్తి పొందుతుంది. ప్రశ్నించే ధైర్యమే స్వేచ్ఛకు మార్గం."

# భూ బకాసురా బై బై..

### ప్రభుత్వ కార్యదర్శి ఉత్తర్వులు జారీ..
### అవినీతి అనకొండలకు వెన్నుదన్ను!
### అడ్డగోలు పనులకు చిరునామా!
### అక్రమ అడ్డుగోడలకు కొండంత అండ!
### బంగారు కత్తి తో భ్రమింపచేసి 'గొంతు కోసే పనులు'!
### లుచ్చా పనులు చేసే పాత్రికేయులకు తాయిలాలు ఇవ్వడంలో దిట్ట!
### ప్రభుత్వ యంత్రాంగానికి పట్టిన 'చీడపురుగు'!





GOVERNMENT OF TELANGANA
ABSTRACT

Public Services – Telangana Civil Services (Executive Branch) Rules, 2024 – Transfer of Sri Ch.Ravinder Reddy, Special Grade Deputy Collector, presently working as Revenue Divisional Officer, Sangareddy – Orders – Issued.


REVENUE (SERVICES.I) DEPARTMENT

G.O.Rt.No.372, Dated:08.09.2025

ORDER :

The following transfer is hereby notified with immediate effect, on administrative grounds:

NOTIFICATION




పటాన్ చేరు: సెప్టెంబర్ 10 (నివాస్ న్యూస్ ప్రతినిధి) సంగారెడ్డి ఆర్డీవో సి.హెచ్ రవీందర్ రెడ్డిని తక్షణమే బదిలీ చేస్తూ ప్రభుత్వ కార్యదర్శి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. 'ఇంటి దొంగను ఈశ్వరుడు కూడా పట్టలేడు' అనే చందంగా కొనసాగిన వ్యవహారం 'హఠాత్తు గా ఈ ఆదేశాలు' అందరిని ఆశ్చర్యానికి గురిచేశాయి. ఆర్డీవోపై పలు అక్రమాల ఆరోపణలే ఈ బదిలీకి కారణమని, అవినీతి అనకొండలకు వెన్నుదన్ను గా ఉండి పరోక్ష సహాయ సహకారాలు అందించారని అధికార వర్గాలు గుసగుసలాడుతున్నాయి. కలెక్టర్‌ను తక్షణమే రిలీవ్ చేయాలని ఆదేశించడంతో పాటు, ఆయనకు ఎటువంటి పోస్టింగ్ ఇవ్వకుండా నేరుగా ప్రభుత్వానికి రిపోర్ట్ చేయాలని ఉత్తర్వులో స్పష్టం చేయడం జిల్లాలో రాజకీయ వర్గాల్లో సంచలనం రేపింది, అదే క్రమంలో బాధితుల హృదయలలో ఆశలు కూడా రేపింది. పటాన్‌చెరు పరిధిలోని 10 ఎకరాల నిషేధిత భూములను ఒక కార్పొరేటర్‌కు హక్కులు కల్పించటం, జిన్నారం మండలంలో 80 ఎకరాల స్పష్టత లేని భూములను బీఆర్ఎస్ ఎమ్మెల్యేకు అనుకూలంగా దారాదత్తం చేయడం, ముత్తంగి, రుద్రారం, కంది గ్రామాల్లో విలువైన అసైన్డ్ భూములకు అక్రమంగా హక్కులు కల్పించడం, అడ్డగోలు పనులకు తానే ఒక చిరునామా అన్నట్టుగా వ్యవహరించడం లాంటి పలు అంశాలపై పలువురు ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేరినట్లు సమాచారం. అలాగే ఐలాపూర్ భూముల వ్యవహారం, రామచంద్రాపురం మండల తహసీల్దార్ పరిధిలోని వెలిమెల గ్రామంలో రెండు జిల్లాల సరిహద్దు భూముల విషయంలో నేరుగా పైరవీకారుడిగా వ్యవహరించడం, ఇదులనాగులపల్లి గ్రామా పరిధి, శివారు లో అక్రమ అడ్డుగోడలకు కొండంత అండ గా అన్నీ తానై ప్రత్యక్ష పరోక్ష సహాయ సహకారాలు అందించి అక్రమార్కులకు అండగా నిలబడటం తో అతడి వ్యవహారశైలి సుస్పష్టమైందని పలువురు గ్రామస్తులు తెలిపారు. రూ. 2వేల కోట్ల విలువైన 60 ఎకరాల ప్రభుత్వ భూమిని ఓ ప్రముఖ రియల్టర్‌కు అనుకూలంగా దారాదత్తం చేయడం వంటి ఆరోపణలు గట్టిగా వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారంపై సీసీఎల్ఏ అధికారులు ఇప్పటికే విచారణ జరిపి లావాదేవీలను తాత్కాలికంగా నిలిపివేసినట్లు సమాచారం. పటాన్‌చెరు, రామచంద్రాపురం, కంది, అమీన్పూర్, జిన్నారం మండలాలకు చెందిన పలు కీలక భూముల ఫైళ్లు మాదాపూర్‌లోని రియల్ ఎస్టేట్ కార్యాలయానికి రహస్యంగా తరలించి, రాత్రికిరాత్రి సర్దుబాట్లు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. బంగారు కత్తి తో భ్రమింపచేసి 'గొంతు కోసే పనుల లాగ' ప్రభుత్వానికి ప్రజలకు నష్టం వాటిల్లి అక్రమార్కులకు దోచిపెట్టి పరోక్షంగా స్వంతలాభం చేసుకొనే విధంగా పనులు చేస్తుంటారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. సంగారెడ్డి రురల్ పోలీస్ స్టేషన్, ఎఫ్ ఐ అర్ నం. 180/2025 పోలీస్ కేసులు నిందితుడైనటువంటి పాత్రికేయుడు పి.వి రావు లాంటి లుచ్చాలకు సహాయం చెయ్యడం, సంగారెడ్డి మండలం, పసల్వాడి గ్రామం, సర్వే నంబర్ 599 లో ప్రభుత్వానికి మభ్యపెట్టి, నిజాలను దాచిపెట్టి.. 'లుచ్చా పనులు చేసే పాత్రికేయుడికి సహాయం అందిస్తూ నిరంతరం పి.వి రావు లాంటి మోసగాన్ని కంటికి రెప్పలాగా కాపాడుతున్నాడని సాటి పాత్రికేయులు అసహనంతో రగిలిపోతున్నారు. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన కంది గ్రామం, సర్వే నంబర్ 616 లో జరిగిన 'భారీ భూ కుంభకోణం' లోని నిజాలు 'లుచ్చా పనులు చేసే పాత్రికేయులకు తాయిలాలు' ఇచ్చిన విషయాలు బయటికి రాకుండా అడ్డుపడుతూ విచారణ జరుగకుండా ప్రభుత్వానికి యంత్రాంగానికి పట్టిన 'చీడపురుగు' లాగా వ్యవహరిస్తున్నాడని గ్రామస్తులు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో ఆర్డీవో బదిలీపై అధికార, రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. సంగారెడ్డి, పటాన్చెరు డివిజన్ లలో ఇంకా ఎంత మేరా భూ కుంభకోణాలు జరిగాయో సమగ్ర దర్యాప్తు చేపడితే మరిన్ని భూ కుంభకోణాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని పలువురు బహిరంగంగానే మాట్లాడుకుంటున్నారు.

## బూర నర్సయ్య గౌడ్ కు శుభాకాంక్షలు తెలియజేసిన భాజపా సీనియర్ నాయకులు బిజ్వార్ మహేష్ గౌడ్.



నివాస్ న్యూస్ ప్రతినిధి. నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర నూతన కార్యవర్గంలో రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమితులైన భువనగిరి మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ ని బుధవారం తన నివాసంలో భాజపా సీనియర్ నాయకుడు బిజ్వార్ మహేష్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మహేష్ గౌడ్ మాట్లాడుతూ బూర నర్సయ్య గౌడ్ ను రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమించడంపట్ల రాష్ట్ర అధ్యక్షులు రా%శీ%చందర్ రావుకు కృతజ్ఞతలు తెలుపుతూ తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పటిష్టం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి సత్తా చాటడం ఖాయమన్నారు. తెలంగాణలో జరిగే శాసనసభ ఎన్నికలలో బిజెపి అధికారం చేపట్టడం సత్యమని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక బీఆర్ఎస్,కాంగ్రెస్ పాలనను చవి చూసిన తెలంగాణ ప్రజలు ప్రత్యామ్నాయంగా బిజెపి వైపు చూస్తున్నారని,స్థానిక సంస్థల ఎన్నికలు ఏ క్షణాన నిర్వహించిన బిజెపి సిద్దంగా ఉందని,ఓటమి భయంతోనే కాంగ్రెస్ వెనుకంజ వేస్తుందని మహేష్ గౌడ్ ఆరోపించారు.


## మాగనూర్ లో.ఘనంగా తెలంగాణ వీరనారి చాకలి. ఐలమ్మ 40. వర్ధంతి. వేడుకలు.




నివాస్ న్యూస్ ప్రతినిధి. నారాయణపేట.జిల్లా మక్తల్ నియోజకవర్గం.మాగనూరు మండల కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ 40 వ వర్ధంతి సభ ఘనంగా నిర్వహించడం జరిగింది తెలంగాణ ప్రజల తెగువను పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన నిప్పు కనిక మన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు సబండ వర్గాల ఆత్మగౌరవానికి మహిళ చైతన్యానికి ప్రత్యేకగా నిలిచిన తెలంగాణ వీరనారి చిట్యాల ఐలమ్మ అని పలువురు కొనియాడారు అలాగే రజక సంఘం నాయకులు మాట్లాడుతూ దేశంలో 17 రాష్ట్రాలలో రజకులను ఎస్సీ జాబితాలో చేర్చడం జరిగింది మిగిలిన రాష్ట్రాలలోను కూడా రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాల్సిందిగా రజక సంఘం నాయకులు డిమాండ్ చేయడం జరిగింది కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు భరత్ కుమార్ పి ఆంజనేయులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆనంద్ గౌడ్ బిజెపి నాయకుడు కృష్ణయ్య రజక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వాబయ్య రజక సంఘం సోదరులు రమేష్ శివాజీ మహదేవ్ వెంకటేష్ బాలప్ప నవీన్ మారుతి గోపాల్ రవి గ్రామ పెద్దలు యువకులు అందరు పాల్గొని ఇట్టి కార్యక్రమం. విజయవంతం చేశారు.

## మక్తల్.లో వీర వనిత చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన మంత్రి

### ఐలమ్మ పోరాట స్ఫూర్తి తరతరాలకు ఆదర్శం: మంత్రి వాకిటి శ్రీహరి



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మను స్మరించిన మంత్రి మక్తల్ నియోజకవర్గ కేంద్రంలోని తన నివాసంలో తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమ అభివృద్ధి, మత్స్య, క్రీడలు మరియు యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ "నిజాం భూస్వాములకు వ్యతిరేకంగా భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం పోరాడిన వీరనారి తెలంగాణ ఆడబిడ్డ చాకలి ఐలమ్మ త్యాగం చిరస్మరణీయం. ఆమె పోరాట స్ఫూర్తి తరతరాలకు ప్రేరణ" అని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రవికుమార్, లక్ష్మారెడ్డి, కల్లూరి గోవర్ధన్, గుంతల రవికుమార్, ఓబ్లేష్, నాగేష్, నాగేశ్వరరావు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా వారికి నివాళులు అర్పించి పూలమాల వేసిన బంజారా వెల్ఫేషన్ అధ్యక్షులు వీ ఎన్ నాయక్ వారి మిత్రులు..



హనుమకొండ జిల్లా సెప్టెంబర్10 న్యూస్

ఈరోజు బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వి ఎన్ నాయక్ తెలంగాణ సాయుధ పోరాటంలో వీరవనతగా నిలిచిన చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా వారికి నివాళులు అర్పించి పూలమాల వేసిన బంజారా వెల్ఫేషన్ అధ్యక్షులు వీ ఎన్ నాయక్ వారి మిత్రులు అనంతరం సాకలి ఐలమ్మ ఆశయాలు కొనియాడారు

## ఉద్యాన పంటలతో ఏడాదికి రూ.లక్షకుపైగా ఆదాయం

వినుకొండ :నివాస్ న్యూస్ ప్రతినిధి ఉద్యాన పంటల సాగులో రైతులు మెలకువలు పాటించి ఆర్థిక అభివృద్ధి సాధించాలని ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ సంచాలకులు డాక్టర్ కె.శ్రీనివాసులు సూచించారు. మండలంలోని నడిగడ్డ గ్రామంలో ఉద్యాన పంటలను ఆయన బుధవారం పరిశీలించారు. ఉద్యాన శాఖ సహకారంతో రైతు పర్వతనేని శ్రీనివాసరావు డ్రాగన్ పండ్ల తోటలో అంతర పంటగా సాగు చేస్తున్న మునగ తోటలను, గుండు శశిధర్ గుప్తా సాగు చేస్తున్న దానిమ్మ, బత్తాయి పండ్ల తోటలను సందర్శించారు. ఉద్యాన శాఖ ద్వారా అందిస్తున్న రాయితీలు అందిపుచ్చుకుని ఎగుమతులకు అవకాశం ఉన్న పండ్ల తోటల సాగు చేపట్టాలని, కనీసం ఒక ఎకరాలో ఉద్యాన పంటల సాగు చేస్తే ఏడాదికి రూ.లక్ష నుండి రూ.2 లక్షల వరకు ఆదాయం పొందొచ్చని చెప్పారు.

## కామ్రేడ్ ఆలా నాయక్ ప్రథమ వర్ధంతి సభ బాలుతండా-రాజోలు.







మహబూబాద్ జిల్లా సెప్టెంబర్ 10 న్యూస్

సిపిఐ-ఎంఎల్ న్యూ డెమోక్రసీ అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు కామ్రేడ్ మాలోత్ ఆలా నాయక్ ప్రథమ వర్ధంతి సభను వారి స్వస్థలం రాజోలు-బాలుతండా లో సిపిఐ- ఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ నిర్వహించింది. ఈ కార్యక్రమానికి సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మండల వెంకన్న హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా కామ్రేడ్ ఆలా నాయక్ గారు అసలు సిసలైన ప్రజానాయకుడని, యుక్త వయస్సులో నుండి ఎర్ర జెండా పట్టుకుని పీడియస్ యు విద్యార్థి సంఘంలో పని చేసి, 40 సంవత్సరాలు కమ్యూనిస్టు పార్టీలోనే ఉంటూ సమ సమాజ స్థాపన కోసం, భూమి కోసం భుక్తి కోసం పీడీత ప్రజల విముక్తి కోసం విరామం ఎరుగని పోరాటం చేశారన్నారు, అదే విధంగా ఆలా నాయక్ గారు ఎవరికి అన్యాయం జరిగిన చూస్తూ ఊరుకునేవాడు కాదని, తనను నమ్ముకున్న వారి కోసం, న్యాయం కోసం ఎవరినైనా ఎదిరించి పోరాడే శక్తి, ధైర్యవంతుడని, తన 60 సంవత్సరాల జీవిత కాలంలో 40 సంవత్సరాల పాటు ఎత్తిన ఎర్ర జెండాను దించకుండా కమ్యూనిస్టు పార్టీతోనే ఉంటూ ప్రజా పోరాటాలు, విప్లవ ఉద్యమాలు, భూ పోరాటాలు చేస్తూ పేద ప్రజలకు అండగా ఉన్నారన్నారు. కామ్రేడ్ ఆల నాయక్ గారు మానుకోట జిల్లా కేంద్రంలో ప్రభుత్వ భూములను కబ్జా చేసిన గుండాలు, రాజకీయ నాయకులకు వ్యతిరేకంగా పోరాటం చేసి, ఆ భూముల్లో ఎర్రజెండా పాతి, కేసుల పాలై జైలుకు సైతం వెళ్ళి కూడా మడమతిప్పకుండా ఆ ప్రభూత్వ భూములను పేద ప్రజలకు పంచారన్నారు. ఆయన సేవలను గుర్తించి పార్టీ కామ్రేడ్ ఆలా నాయక్ ను డోర్నకల్ నియోజకవర్గం ఎంఎల్ఏ అభ్యర్థిగా భరిలో దింపిందన్నారు. ఆయన తను పుట్టి పెరిగిన బాలుతండా, హరిదాస్ తండా గ్రామ పంచాయతీ, రాజోలు గ్రామ పంచాయతీ ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారు, అలాగే మండల, జిల్లా స్థాయిలో అందరికీ సుపరిచితులని కొనియాడారు, కామ్రేడ్ ఆలా నాయక్ గారు మన మధ్యలో లేకపోవడం మా పార్టీకి, వారి కుటుంబానికి, బందు మిత్రులుకు ఈ ప్రాంత ప్రజలకు తీరని లోటని, వారి కుటుంబానికి, కామ్రేడ్ ఆలా నాయక్ ను నమ్ముకున్న ఈ ప్రాంత ప్రజలకు మా పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పట్టణ కార్యదర్శి కామ్రేడ్ హలావత్ లింగన్న, జిల్లా నాయకులు, జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ దేవేందర్, టౌన్ కమిటీ సభ్యులు సామ పాపన్న, బిక్షపతి, రవన్న, వెంకటాద్రి, కోబాల్, గండు క్రిష్ణ, కుటుంబ సభ్యులు మాలోత్ మంగిలాల్ నాయక్, వాల్యి నాయక్, వీరన్న నాయక్, వసంతరావ్ నాయక్, సురేష్ నాయక్, నరేష్ నాయక్, గణేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన గ్రామ అభివృద్ధికి ఆది కర్మయోగి అభియాన్ పథకం ఒక వరం :ఎంపీడీవో విజయ భాస్కర్ రెడ్డి

## కర్మయోగి పథకంతో గ్రామాల అభివృద్ధికి శ్రీకారం: ట్రైనింగ్ టీం లీడర్ హెచ్ ఎం ప్రకాష్





**నివాస్ న్యూస్ పాల్వంచ**

గిరిజన గ్రామాల అభివృద్ధి, మౌలిక వసతుల ఏర్పాటులో ఆది కర్మ యోగి అభియాన్ శిక్షణా కార్యక్రమం ఎంతో ఉపయోగకరమని మండల పరిషత్ అభివృద్ధి అధికారి విజయభాస్కర్ రెడ్డి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ "ఎన్నికైన ఏడు గ్రామాల అభివృద్ధి కోసం టీం వర్క్ ద్వారా పనిచేసి, విజన్ - 2030 వరకు సంక్షేమ పథకాలు గిరిజనులకు చేరేలా ప్రణాళిక చేయాలి" అని సూచించారు. రెండవ రోజు ముగింపు సమావేశంలో ఫారెస్ట్, రెవెన్యూ, హెల్త్, ఎడ్యుకేషన్ విభాగాల అధికారులు,డిఆర్డిఏ సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ లక్ష్మీ ప్రసన్న, ఏపీఓ పోరండ్ల రంగా, ఏపిఎం మీరాభి, టీం లీడర్ హెచ్.ఎం. ప్రకాష్ రావు, ఐసిడిఎస్ సూపర్వైజర్ మాధవి లత, హెచ్‌డబ్ల్యూ.ఓ పవన్ కుమార్, సి.సి. శ్రీను, హెల్త్ సూపర్వైజర్ సడల దేవి, హెచ్ఎంలు భద్రు,విజయ కుమారి తదితరులు పాల్గొన్నారు.

# మరాఠా ఉద్యమ స్ఫూర్తితో ముందుకు వెళ్దాం

-డిమాండ్ల సాధనకు అన్ని సంఘాలతో జెఏసి : నీలం మధు ముదిరాజ్.
-ఉమ్మడి కరీంనగర్ లో టిఎంపిఎస్ బహిరంగ సభ.
-వేలాదిగా హాజరైన జనం.
-భారీ ర్యాలీతో నీలంకు ఘన స్వాగతం.






పటాన్ చేరు: సెప్టెంబర్ 10 (నివాస్ న్యూస్ ప్రతినిధి) అందరం కలిసి ముందుకు నడిస్తేనే భావితరాల అభివృద్ధి సాధ్యపడుతుందని మన జాతి యాచించే స్థాయి నుంచి శాసించే స్థాయిలోకి రావాలంటే పార్టీలకతీతంగా ఏకమై అన్ని వర్గాలను కలుపుకొని స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాల్సిన అవసరం ఉందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. బుధవారం కరీంనగర్ పట్టణంలోని పద్మనాయక కళ్యాణ మండపంలో తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి (టీ ఎం పి ఎస్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ ముదిరాజ్ జాతి హక్కుల సాధనకు (టీ ఎం పి ఎస్) పని చేస్తుందని అన్నారు, ఉద్యమాలకు పురిటిగడ్డైన కరీంనగర్ లో (టీ ఎం పి ఎస్) వారు బహిరంగ సభ నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ప్రధానంగా ముదిరాజుల దీర్ఘ కాలిక డిమాండ్లైన బి సి డి నుంచి బీసీ ఏ లోకి మార్చే ప్రక్రియతో పాటు ముదిరాజ్ జాతి బిడ్డలను రాజకీయంగా చైతన్యం చేసే ప్రక్రియలో భాగంగా టిఎంపిఎస్ పనిచేయడం అభినందనీయమన్నారు. మన భావితరాలకు బంగారు భవిష్యత్తు అందించాలంటే మనమంతా ఏకమవాల్సిన తరుణం ఆసన్నమైందన్నారు. ముదిరాజ్ జాతి మనగడం కోసం మన హక్కుల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సంఘాలన్నీ ఒక్క తాటిపైకి వచ్చి ఉద్యమించాలని కోరారు. అందుకు ప్రతి ముదిరాజ్ బిడ్డ కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు. ఒకప్పుడు మన జాతి బిడ్డలు రాజకీయంగా ఎదగకుండా కుట్రలు చేశారని ఆ కుట్రలను చేధించుకుని మనం రాజకీయంగా ఎదగాలన్నారు. తెలంగాణ రాష్ట్ర జనాభాలో మెజార్టీగా ఉన్న ముదిరాజులు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటి ఎంపీపీలుగా, జడ్పిటిసిలుగా సర్పంచులు గా రాణించాలన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల నాటికి పది నుంచి 15 మంది ఎంపీలుగా ఎమ్మెల్యేలుగా మన జాతి బిడ్డలు పోటీ చేసేలా ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగాలన్నారు. మన హక్కుల సాధన తో పాటు రాజకీయంగా మన జాతి బిడ్డలు రాణించాలంటే అన్ని సంఘాలు రాజకీయ జేఏసీగా ఏర్పడాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. అందుకు మేధావులు మిగిలిన సబ్బండ కులాల మద్దతు తీసుకుని అన్ని వర్గాలను కలుపుకొని రాజకీయంగా ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు. మరాఠా ఉద్యమ స్ఫూర్తితో సౌత్ ఇండియాలోని మత్స్యకారులంతా ఏకమై ఉద్యమిస్తే మన జనాభాకు తగ్గట్లు రిజర్వేషన్ సాధించుకోవచ్చని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిసారి మన ముదిరాజుల అభ్యున్నతి కోసం కృషి చేయడమే కాకుండా మన బిడ్డలకు రాజకీయ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నాడని కొనియాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మద్దతుతో మన ప్రధాన డిమాండ్ అయిన బీసీ డీ నుంచి బీసీ ఏలోకి మార్చే ప్రక్రియ ను ప్రారంభించేందుకు కృషి చేస్తానన్నారు. అందుకుగాను త్వరలో మన జాతి మేధావులు, వ్యాపారులు, సంఘాలతో కలిసి ముఖ్యమంత్రిని కలుద్దామని అన్నారు. అదేవిధంగా మత్స్యకారులకు పెన్షన్ అందించే విధంగా కృషి చేస్తానన్నారు. మత్స్యకారుల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు. మన జాతి బిడ్డలకు ఎప్పుడు ఎలాంటి సహకారం కావాలన్నా ముందుండి అందించడానికి తను సిద్ధంగా ఉన్నానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో (టీ ఎం పి ఎస్) రాష్ట్ర అధ్యక్షులు సుంకరబోయిన మహేష్, మత్స్య సహకార సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కొలిపాక నరసయ్య,కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కూనంచుల మహేందర్, కొలిపాక శ్రీనివాస్, టీఎంపీఎస్ ప్రధాన కార్యదర్శి ఉప్పర వేణి రంజిత్, వర్కింగ్ ప్రెసిడెంట్ కాషబోయిన శేఖర్,కీసర సంపత్,జిల్లా మత్స్య సహకార సంఘాల చైర్మన్ పిట్టల రవీందర్, వైస్ చైర్మన్ కుమారస్వామి, సిరిసిల్ల అధ్యక్షులు చుక్కల రాము, సిద్దిపేట అధ్యక్షులు చెందు శ్రీనివాస్, టీఎంపీఎస్ ప్రధాన కార్యదర్శి జోగిని రవి, ఉపాధ్యక్షులు అట్టెం రమేష్, అశోక్, బోయిన దేవరాజు, కార్యదర్శి రవి, ప్రవీణ్, నరసింహులు, పండుగ స్వామి, వేలాదిగా పాల్గొన్న మత్స్యకారులు పాల్గొన్నారు.

# గీత సహస్ర సంజయ్ దంపతుల కుమార్తె చార్వి కృష్ణ 21 రోజు లో ఉయ్యాలలో వేసిన సందర్భంగా లంబాడా లైవ్ ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పల్లవి రాజు నాయక్ శుభాకాంక్షలు తెలపడం జరిగింది





**హనుమకొండ జిల్లా సెప్టెంబర్ 10 న్యూస్**

హనుమకొండ జిల్లా గుండ్ల సింగారం బాలాజీ బంజారా కాలనీలో ఈరోజు లావుడియా శారద శంకర్ నాయక్ సంజయ్ అల్లుడు గీత సహస్ర కుమార్తె దంపతులకు జన్మించిన చార్వి కృష్ణ పాపకు ఉయ్యాల లో వేసిన సందర్భంగా లంబాడ లైవ్ ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షులు లావుడియా పల్లవి రాజు నాయక్ జీవన శ్రీ పోరిక వనిత రవినాథ్ భూక్య మౌనిక మురళి కోర్ర విమల జెట్ మాల్ ప్రమోద్ నునావత్ మానస రవి లావుడియా వనిత గోవర్ధన్ కళ్యాణ్ రాధిక బాలు అరుణ విమల తేజ శివాని సునీత సరితా విక్రమ్ సింగ్ రాందాస్ బిచ్చ నాయక్ బంధుమిత్రులు మొదలైన వారు పాల్గొని శుభాకాంక్షలు తెలపడం జరిగింది

# నూతన రిజర్వాయర్లతో ప్రతి ఇంటికి స్వచ్ఛ జలాలు

-అమీన్పూర్ బంధం కొమ్ములో నూతన రిజర్వాయర్ నుండి మంచినీటి సరఫరా ప్రారంభం
-హాజరైన ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీ అంజిరెడ్డి
-పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**అమీన్పూర్: సెప్టెంబర్ 10 (నివాస్ న్యూస్ ప్రతినిధి)**

శరవేగంగా అభివృద్ధి చెందుతున్న అమీన్పూర్ మున్సిపల్ పరిధిలో మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం నూతన రిజర్వాయర్లు నిర్మించడంతోపాటు.. ప్రతి ఇంటికి స్వచ్ఛమైన జలాలు అందిస్తున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని బంధం కొమ్ము శ్రీకృష్ణ బృందావన్ కాలనీలో 11 కోట్ల 32 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించిన 2 మిలియన్ లీటర్ల (జి ఎల్ ఎస్ ఆర్) రిజర్వాయర్ పైపులైన్ వ్యవస్థను బుధవారం మెదక్ ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీ అంజిరెడ్డిలతో కలిసి ఎమ్మెల్యే జిఎంఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సుమారు 300కు పైగా కాలనీలతో అభివృద్ధిలో అగ్రగామిగా నిలుస్తున్న అమీన్పూర్ మున్సిపల్ పరిధిలో తాగునీటి సమస్యకు ఇబ్బందులు తలెత్తకుండా ఐదు రిజర్వాయర్లు నిర్మించామని తెలిపారు. నూతన కాలనీలలో సైతం మంచినీటి పైపులైన్లు వేయడంతో పాటు ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తావినీరు అందిస్తున్నామని పేర్కొన్నారు. నీటి కొరతకు ప్రత్యేకగా నిలిచి అమీన్పూర్ మున్సిపాలిటీలో నేడు ప్రతి ఇంటికి మంచినీరు అందించిన ఘనత తమకే దక్కుతుందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న పూర్తి సహాయ సహకారాలతో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టబోతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జలమండలి జిఎం సుబ్బారాయుడు, డీజీఎం చంద్రశేఖర్, ఏఈ పూర్ణేశ్వరి, మాజీ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకై ప్రతిరోజు మొక్కలు నాటుతున్న చిరంజీవి విశ్వామిత్ర చౌహాన్

## అభినందించిన ప్రకృతి ప్రేమికులు హరినాథ్,బాలు నాయక్



**నివాస్ న్యూస్ పాల్వంచ**

పర్యావరణ పరిరక్షణ కొరకు తన వంతు బాధ్యతగా కృషి చేస్తూ వాక్ ఫర్ ట్రీస్ కాన్సెప్ట్ తో గత మూడు సవంత్సరాలుగా క్రమం తప్పకుండా ప్రతిరోజు మొక్కలు నాటుతున్న చిరంజీవి విశ్వామిత్ర చౌహాన్ ప్రతిరోజు మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా మంగళవారంరోజు పాల్వంచలో గల అయ్యప్పస్వామి దేవాలయం ఆవరణంలో ప్రభుత్వ ఆంగ్ల ఉపాధ్యాయులు బాలుతో సీడ్ మ్యాన్ ఆఫ్ ఇండియా హరినాథ్ తో కలిసి రుద్రాక్ష మొక్కలు నాటారు.

# గుంటూరులో కుండపోతగా వర్షం

గుంటూరు : **నివాస్ న్యూస్ పాల్వంచ** గుంటూరులో బుధవారం రాత్రి భారీ వర్షం కురిసింది. ఉరుములు, మెరుపులు, పిడుగులతో కూడిన వర్షంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. రాత్రి 9 గంటల నుంచి ప్రారంభమైన వాన 11 గంటల వరకు కొనసాగింది. కుండపోత వానతో రహదారులపై వర్షం నీరు, మురుగునీరు పారింది. పల్లపు ప్రాంతాలు జలమయమయ్యాయి. మూడు వంతెనల మార్గంలో రాకపోకలకు వాహనదారులు ఇబ్బంది పడ్డారు. కంకర గుంట ఆర్‌యూబిలోకి వర్షం నీరు చేరి వాహన రాకపోకలు నిలిచాయి. ప్రధాన రహదారులపై వర్షం నీరు 3 అడుగుల వరకు పారడంతో వాహనదారులు ఇళ్లకు వెళ్లడానికి ఇబ్బంది పడ్డారు. పలు ప్రాంతాల్లో రాకపోకలకు అంతరాయం కలిగింది. పాదాచారులు కూడా నీళ్లలో నడిచి వెళ్లారు. కొన్ని ప్రాంతాల్లో అపార్టుమెంట్స్‌లోని సెల్లార్లలోకి నీరు చేరింది. బ్రాడీపేట, లక్ష్మీపురం, పట్టాభిపురం, మార్కెట్ సెంటర్, విద్యానగర్, అమరావతి రోడ్డులో భారీగా వాననీరు చేరింది. నగరంలో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం దృష్ట్యా అధికారులు ముందుజాగ్రత్త చర్యలు తీసుకోవాలని కమిషనర్ పులి శ్రీనివాసులు ఒక ప్రకటనలో ఆదేశించారు.

# నేపాల్ తాత్కాలిక ప్రధానిగా సుశీలా కర్కి !



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

: నిరసనలు, ఆందోళనలు, హింసతో అట్టుడికిన నేపాల్‌లో నెమ్మదిగా సాధారణ పరిస్థితులు నెలకొంటున్నాయి. రెండు రోజులుగా ఉద్యమించిన అక్కడి యువత (జెనరేషన్ జెడ్ -జెన్ జెడ్) తాత్కాలిక ప్రభుత్వ ఏర్పాట్లపై దృష్టి సారించారు. బుధవారం నిర్వహించిన ఒక ఆన్‌లైన్ సమావేశంలో నేపాల్ సుప్రీంకోర్టు మాజీ చీఫ్ జస్టిస్ సుశీలా కర్కి(73)ని తాత్కాలిక ప్రధానిగా నియమించాలని జెన్-జెడ్ ఉద్యమం ప్రతిపాదించింది. దీనికి ఆమె కూడా సానుకూలంగా స్పందించారు. దీంతో అనూహ్య పరిణామాలు చోటుచేసుకుంటే తప్ప మిగిలిన ప్రక్రియ లాంఛనమే అని భావిస్తున్నారు. ఒక మీడియా సంస్థతో మాట్లాడిన ఆమె కీలక బాధ్యతలు స్వీకరించడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. రెండు రోజుల పాటు జరిగిన ఆందోళనల్లో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలను ఆదుకోవడం తన తొలి ప్రాధాన్యతగా ఆమె చెప్పారు. సోషల్ మీడియాపై నిషేధంతో జెన్ జెడ్ నేతృత్వంలో ప్రారంభమైన ఉద్యమం ఆ తరువాత అవినీతి వ్యతిరేకపోరాటంగా మారిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో పెద్ద ఎత్తున హింసాత్మక సంఘటనలు చోటుచేసుకున్నాయి. దీంతో ప్రధాని కెపి శర్మ సహా పలువురు మంత్రులు తమ పదవులకు రాజీనామాలు చేశారు.

# వీరనారి చాకలి ఐలమ్మ నేటి యువతకు స్ఫూర్తిదాయక మని జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా పేర్కొన్నారు.





**నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా**

సమాజంలో అణచివేతలకు వ్యతిరేకంగా పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ నేటి యువతకు స్ఫూర్తిదాయక మని జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా పేర్కొన్నారు. చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా బుధవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ, వివిధ కుల సంఘాల ప్రతినిధుల తో కలసి అదనపు కలెక్టర్ రాధిక గుప్తా జ్యోతి ప్రజ్వలన చేసి చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ సామాజిక సమానత్వం కోసం తన జీవితాన్ని త్యాగం చేసారని, ఆమె పోరాటం కేవలం ఒక వర్గానికే కాకుండా సమాజంలోని ప్రతిఒక్కరికి స్ఫూర్తిదాయకమని, నేటి యువత ఐలమ్మ ధైర్యసాహసాలను ఆదర్శంగా తీసుకొవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిసీ వెల్ఫేర్ అధికారి ఝాన్సీరాణి, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి కాంతమ్మ, జిల్లా సోషల్ వెల్ఫేర్ అధికారి వినోద్ కుమార్, వివిధ కుల సంఘాల ప్రతినిధులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు....

# కీసరగుట్ట శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి హుండీ లెక్కింపు





నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మేడ్చల్ జిల్లా: దమ్మాయిగూడ మున్సిపాలిటీ, కీసరగుట్ట లోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో 6 నెలల హుండీ లెక్కింపు బుధవారం నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా సహాయ కమిషనర్ పర్యవేక్షణలో లెక్కించడం జరిగింది. హుండీ ఆదాయము 23 లక్షల 67 వేల 789 రూపాయలు మరియు అన్నదానం హుండీ 68,345 రూపాయలు వచ్చినది. ఈ కార్యక్రమంలో

ఆలయ ఈవో కట్ట సుధాకర్ రెడ్డి, ఆలయ చైర్మన్ తటాకం నారాయణ శర్మ, ధర్మకర్తల మండల సభ్యులు, కార్యనిర్వహణ అధికారి, దేవాలయ సిబ్బంది పాల్గొన్నారు. నరసింహ సేవా సమితి సభ్యులచే లెక్కింపు చేయడం జరిగినది.

## జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయురాలు అవార్డు అందుకున్న జాటోత్ పార్వతి బాయి.





**వరంగల్ జిల్లా నివాస్ న్యూస్ ప్రతినిధి:-**

టీచర్స్ డే సందర్భంగా రాష్ట్రంలోని వివిధ పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులు ఉపాధ్యాయురాలకు ఆయా జిల్లా కలెక్టర్ల చేతుల మీదుగా ఉత్తమ అవార్డులను అందజేశారు. ఈ క్రమంలో జనగామ జిల్లా స్టేషన్.ఘనపూర్ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు జాటోతు పార్వతి బాయ్ గత 20 సంవత్సరాలుగా ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వివిధ పాఠశాలలో గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధికి తినలేని సేవలు అందిస్తున్నందుకు గుర్తించిన జనగామ జిల్లా యంత్రాంగం జిల్లా కలెక్టర్ చేతులమీదుగా ఈనెల 8న గురుపూజోత్సవం టీచర్స్ డే సందర్భంగా జనగామలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో జాటోతు పార్వతి బాయి ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎన్నిక చేసి కలెక్టర్ చేతులమీదుగా అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఉత్తమ అవార్డు పొందిన జాటోతు పార్వతీ భాయి జిల్లా ఉపాధ్యాయ సంఘాలతో పాటు వివిధ గిరిజన ప్రజా సంఘాలు శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో మరెన్నో అవార్డులు అందుకోనీ అత్యున్నత స్థానంలో వెలుగొందాలని ఆకాంక్షించారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలు అవార్డు పొందిన జాటోతు పార్వతి బాయి లంబాడి జాయింట్ యాక్షన్ కమిటీ (ఎల్. జెఏసి) నాయకులు జై సింగ్ రాథోడ్, చాటు కిషన్ నాయక్, వి ఎన్ నాయక్, భాను వెంకన్న నాయక్ తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## అనంతపురం వైసీపీ ఉనికి కోల్పోతుంది.

**ఫేక్ రాజకీయాలతో మోసం చేయాలని వైసీపీ చూస్తోంది.**
**వైసీపీ పార్టీ ఆఫీసు మూసుకొని, సోషల్‌మీడియా ఆఫీసులు తెరిచారు.**
**ఎన్నికల సమయంలో సిద్ధం, సిద్ధం అని ఎగిరిపడ్డారు.**
**ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తామని అంటున్నారు సీఎం చంద్రబాబు.**



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 10**


వైఎస్ జగన్‌కు సీఎం చంద్రబాబు కౌంటర్ మెడికల్ కాలేజీ అంటే ఏంటో తెలుసా భూమి ఇవ్వగానే అది మెడికల్ కాలేజీ అయిపోదు-చంద్రబాబు 17 మెడికల్ కాలేజీలు ఉంటే.. ఒక్కటే పూర్తయ్యింది గత పాలకులు మెడికల్ కాలేజీలకు పునాదులేసి వదిలేశారు అందుకే మా హయాంలో పీపీపీ విధానం తీసుకొచ్చాం మెడికల్ కాలేజీలపై అసెంబ్లీలో చర్చకు రావాలి ఎస్సీ వర్గీకరణ అమలు చేసిన ఘనత మాదే-చంద్రబాబు వైసీపీ ఉనికి కోల్పోతోంది-చంద్రబాబు వైసిపి ఆఫీసులు మూసేసి సోషల్ మీడియా ప్రచారం చేస్తోంది ప్రతిపక్ష హోదా ఇవ్వాల్సింది ప్రజలు..మేం కాదు వైసీపీ నేతలకు అసెంబ్లీకి వచ్చి చర్చించే దమ్ముందా అసెంబ్లీకిరాకుండా రప్పారప్పా అంటూ రంకెలేస్తున్నారు ఇక్కడ ఉన్నది, సి బి ఎన్ పవన్ కల్యాణ్..బెదిరింపులకు భయపడం ఒంటిమిట్ట, పులివెందులలో ప్రజలు మీ బెండు తీశారు హింసా రాజకీయాలకు పాల్పడితే చూస్తూ ఊరుకోం-చంద్రబాబు

## రాష్ట్రంలో ప్రభుత్వం ఉందా ?

అమరావతి బ్యూరో : రాష్ట్రంలో ప్రభుత్వం పాలన పేరుతో దోపిడీకి పాల్పడుతోందని, అసలు ప్రభుత్వం ఉందా లేదా అనే అనుమానం వ్యక్తమవుతోందని మాజీ సిఎం జగన్ అన్నారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలు ప్రైవేటు వ్యక్తుల దోపిడీకి గురవుతున్నాయన్నారు. దీనికి పాలకులు సహకరిస్తున్నారని చెప్పారు. యూరియాను టిడిపి నాయకులే బ్లాక్ మార్కెట్‌కు తరలించి రూ.250 కోట్ల స్కామ్‌కు పాల్పడ్డారన్నారు. రైతులు క్యూలో నించుంటే పట్టించుకున్న నాథుడు లేడని, అసలు ప్రభుత్వం పాలన చేస్తుందా లేదా అనే అనుమానాలు కలుగుతున్నాయని చెప్పారు. రైతుల పక్షాన అధికారులను కలిసి అర్జీ ఇస్తామని తెలిపినా అనుమతిలేదంటూ పోలీసులు నోటీసులు ఇస్తున్నారన్నారు.

## దసరా రోజున ఆటో డ్రైవర్ లకు వాహన మిత్ర

**సంక్షేమం అంటే ఓట్ల రాజకీయం కాదు.**
**ప్రజల జీవన ప్రమాణం పెరగాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.**



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 10**

సూపర్ సిక్స్ సూపర్ హిట్' పేరిట కూటమి పార్టీల ఆధ్వర్యంలో అనంతపురంలో నిర్వహించిన బహిరంగసభలో సీఎం ప్రసంగించారు. దసరా రోజున వాహన మిత్ర పథకం ప్రారంభించి ఒక్కో ఆటో డ్రైవర్‌కు రూ.15వేలు చొప్పున ఇస్తామని చంద్రబాబు తెలిపారు రప్పా రప్పా అంటే చూస్తూ ఊరుకుంటామా?ఇక్కడ ఉన్నది సీబీఎన్ అసెంబ్లీకి రాకుండా. రప్పా రప్పా అంటూ రంకెలేస్తున్నారు. రప్పా రప్పా అంటే చూస్తూ ఊరుకుంటామా? ఇక్కడ ఉన్నది సీబీఎన్. సోషల్ మీడియాలో అసభ్య పోస్టులు పెట్టిన 10 నిమిషాల్లో పోలీసులు వస్తారన్న చంద్రబాబు

## దిగొచ్చిన ట్రంప్ తాత



**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 10**

రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నందుకు భారత దేశం దిగుమతులపై అమెరికా అదనపు సుంకాలు విధిస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే పలు ఉత్పత్తులపై 50శాతం సుంకాలను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించారు. మరికొద్ది రోజుల్లో సుంకాల భారాన్ని పెంచుతామంటూ హెచ్చరికలు కూడా జారీ చేశారు.

అయితే, ట్రంప్‌లో ఉన్నట్లుండి ఒక్కసారిగా మార్పు వచ్చినట్లు కనిపిస్తోంది. ట్రంప్ ఎంత దూకుడుగా వ్యవహరించి నా భారత ప్రధాని నరేంద్ర మోదీ ఆచితూచి ముందు కు అడుగు వేస్తున్నారు. వ్యూహాత్మకంగా అమెరికాను ఇరుకునపెట్టే ప్రయత్నాలు చేస్తున్నారు. దీంతో ట్రంప్ భారత్‌పై తన వైఖరిని మార్చుకుంటు న్నట్లు కనిపిస్తోంది.

భారత్ – యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాలు వాణిజ్య అడ్డంకులను తొలగించుకునేందుకు చర్చలు కొనసాగిస్తున్నాయని ప్రకటించడానికి నేను సంతోషిస్తున్నాను. రాబోయే రోజుల్లో నా స్నేహితుడు, ప్రధాని నరేంద్ర మోదీతో మాట్లాడేందుకు నేను ఎదురు చూస్తున్నా ను. ఇరు దేశాల మధ్య జరిగే వాణిజ్య చర్చలకు విజయవంతమైన ముగింపు వచ్చేందుకు ఎటువంటి ఇబ్బంది ఉండదని ఖచ్చితంగా అనుకుంటున్నాను' అంటూ ట్రంప్ పేర్కొన్నారు.

దీనికి ముందు ట్రంప్ వైట్ హౌస్ లో ఒక ప్రకటన చేస్తూ.. భారత్ – అమెరికా దేశాల మధ్య సంబంధాలు చాలా ప్రత్యేకమైనవిగా చెప్పుకొచ్చారు. ఇండియాతో సంబంధాలను పునరుద్ధరించడానికి మీరు సిద్ధంగా ఉన్నారా అంటూ మీడియా ప్రశ్నించగా.. నేను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటాను. భారత ప్రధాని నరేంద్ర మోదీకి నేను ఎప్పటికీ స్నేహితుడినే. ఆయన గొప్ప ప్రధాని. అయితే, ఈ నిర్దిష్ట సమయంలో ఆయన చేస్తున్నది నాకు నచ్చడం లేదు. కానీ, భారత్ – అమెరికా దేశాల మధ్య చాలా ప్రత్యేకమైన సంబంధం ఉంది అంటూ ట్రంప్ చెప్పారు.

## శంషాబాద్ విమానాశ్రయంలో 14 కోట్ల విలువైన గంజాయి పట్టివేత!

హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 10 శంషాబాద్ విమానాశ్రయం భద్రత అధికారులు బుధవారం రూ.14కోట్ల విలువైన గంజాయిని పట్టుకున్నారు. బ్యాంకాక్ నుంచి వచ్చిన ఓ ప్రయాణికుడి నుంచి 13.9 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని హైదరాబాద్‌కు చెందిన సయ్యద్ రిజ్వీగా భద్రత అధికారులు గుర్తించారు. అతడిని అదుపులోకి తీసుకున్నారు. గంజాయి విలువ రూ.14 కోట్లు ఉంటుందని అంచనా వేశారు. తెలంగాణ ప్రభుత్వం ఈగల్ టీమ్స్ ఏర్పాటు చేసి డ్రగ్స్, గంజాయి రవాణా కట్టడికి ప్రయత్నిస్తున్నప్పటికి రాష్ట్రంలో తరుచు గంజాయి, డ్రగ్స్ దందాలు



వెలుగుచూస్తున్న తీరు సమస్య తీవ్రతను చాటుతుందంటున్నారు నిపుణులు. ఇటీవల ముంబై క్రైమ్ బ్రాంచ్ పోలీసులు హైదరాబాద్ లో రూ.12వేల కోట్ల డ్రగ్స్ పట్టుకోవడం చూస్తే రాష్ట్రంలో మరింత భద్రత పెంచే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు.

## శిల్పానగర్‌లో 'శ్రీ పూజ్య కలెక్షన్స్' గ్రాండ్ ఓపెనింగ్ ఘనంగా ప్రారంభమైంది.

**ముఖ్య అతిథిగా విచ్చేసిన పి. గిరి రాజు (డీసీపీ, సి.ఎస్.డబ్ల్యు హైదరాబాద్) రిబ్బన్ కట్ చేసి శుభారంభం చేశారు.**








నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండల్ నాగారం నాగారం మున్సిపాలిటీ ఆరో వార్డు శిల్పానగర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన 'శ్రీ పూజ్య కలెక్షన్స్' బుధవారం ఘనంగా ప్రారంభమైంది. ముఖ్య అతిథిగా విచ్చేసిన పి. గిరి రాజు (డీసీపీ, సి.ఎస్.డబ్ల్యు హైదరాబాద్) రిబ్బన్ కట్ చేసి శుభారంభం చేశారు. ఈ కార్యక్రమంలో నాగారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్ర రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్, మాజీ కౌన్సిలర్ పిజ్జా శ్రీనివాస్ గౌడ్, మాజీ కౌన్సిలర్ కౌకుట్ల అనంతరెడ్డి తదితరులు ప్రత్యేక అతిథులుగా పాల్గొన్నారు. షాపు యజమాని భవాని మాట్లాడుతూ ం "ప్రారంభోత్సవ ఆఫర్‌గా 30% వరకు ప్రత్యేక తగ్గింపు అందిస్తున్నాం. ఈ ఆఫర్ దసరా వరకు కొనసాగుతుంది" అన్నారు. 'శ్రీ పూజ్య కలెక్షన్స్' లో వన్ గ్రామ్ గోల్డ్ ఫ్యాన్సీ జ్యువెలరీ, మట్టి ఫ్యాన్సీ జ్యువెలరీ, లక్ష్మి జ్యువెలరీ, రోడియం జ్యువెలరీ, గాజులు, కాస్మెటిక్స్ అన్ని రకాల ఫ్యాన్సీ ఐటమ్స్ అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

## వెంకటేశ్వర నగర్ బస్తీ దవాఖానాలో రక్తదాన శిబిరం – 50 మందికి పైగా రక్తదానం!







100 రోజుల ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా నాగారం మున్సిపాలిటీ 12వ వార్డు వెంకటేశ్వర నగర్ కాలనీ బస్తీ దవాఖానాలో, వివేకానంద ఎన్విరాన్మెంట్ ఇంటర్నేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా రక్తదాన శిబిరం జరిగింది. మొట్టమొదటగా నాగారం మున్సిపాలిటీ కమిషనర్ భాస్కర్ రెడ్డి స్వయంగా రక్తదానం చేసి, సమాజ సేవకు ముందుండి ఆదర్శంగా నిలిచారు. ఆయనతో పాటు మున్సిపాలిటీ సిబ్బంది, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని 50 మందికి పైగా రక్తదానం చేసి, ప్రాణాలను రక్షించే మహోన్నత సేవలో భాగమయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ఆఫ్ నాగారం అధ్యక్షుడు శివకుమార్, ఉపాధ్యక్షుడు చంచల సంతోష్ కుమార్, ప్రధాన సలహాదారులు కరుణాకర్ గౌడ్, సతీష్ కుమార్, బాలకృష్ణ తదితర జర్నలిస్టులు కూడా రక్తదానం చేసి, "జర్నలిస్టులు కేవలం వార్తలకే కాకుండా ప్రజాసేవలో కూడా ముందుంటారు" అనే విషయాన్ని మరోసారి రుజువు చేశారు.

## గూడెం...కార్మికులకు ఆపన్న హస్తం..

**-సాయిబాబా సెల్యులోజ్ పరిశ్రమలో గాయపడ్డ కార్మికుడికి అండగా ఎమ్మెల్యే జిఎంఆర్.**
**-ప్రమాదంలో కుడి చేయి కోల్పోయిన కార్మికుడు అమర్ సింగ్.**
**-యాజమాన్యంతో మాట్లాడి రూ.25 లక్షల పరిహారం అందచేత.**
**-భవిష్యత్తులో అండగా ఉంటానని భరోసా.**
**-ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపిన బాధిత కుటుంబం.**

**పటాన్ చేరు: సెప్టెంబర్ 10 (నివాస్ న్యూస్ ప్రతినిధి)**

కార్మిక నేపథ్యం నుంచి వచ్చిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మరోసారి తన ఉదారతను చాటుకున్నారు. పటాన్ చెరు పారిశ్రామికవాడలో ఎక్కడ ప్రమాదం జరిగిన కార్మికుల పక్షాన నిలబడుతూ యాజమాన్యంతో మాట్లాడి మెరుగైన పరిహారం అందిస్తూ కార్మిక పక్షపాతిగా నిలుస్తున్నారు. గతంలో అగర్వాల్ రబ్బర్ ఫ్యాక్టరీలో మరణించిన కార్మికుడికి 60 లక్షల రూపాయల నష్టపరిహారాన్ని ఇప్పించిన తరహాలోనే ఇదే రీతిలో పటాన్ చెరు లోని సాయిబాబా సెల్యులోజ్ పరిశ్రమలో జరిగిన ప్రమాదంలో గాయపడ్డ కార్మికుడికి ఆపన్న హస్తం అందించారు. గత శనివారం శ్రీ సాయిబాబా సెల్యులోస్ పరిశ్రమలో ప్రమాదవశాత్తు అమర్ సింగ్ అనే కార్మికుడు (59) తీవ్రంగా గాయపడ్డాడు. మెషిన్ లో పడి కుడి చేయిని కోల్పోయాడు. దీంతో తమకు న్యాయం చేయాలని బాధిత కుటుంబ సభ్యులతో పాటు కార్మికులు పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిని ఆశ్రయించారు. దీంతో రంగంలోకి దిగిన ఎమ్మెల్యే గూడెం బాధిత కార్మికుడికి మెరుగైన చికిత్స అందించాలని ధ్రువ ఆసుపత్రి యాజమాన్యాన్ని ఆదేశించారు. అనంతరం శ్రీ సాయి బాబా సెల్యులోజ్ పరిశ్రమ యాజమాన్యంతో మాట్లాడి వారిని ఒప్పించి రూ.25 లక్షల పరిహారాన్ని ఇప్పించారు. బుధవారం సాయంత్రం పటాన్చెరు పట్టణంలోని





ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కంపెనీ ప్రతినిధులతో కలిసి ఆర్థిక సహాయాన్ని అందించారు. భవిష్యత్తులోనూ అన్ని విధాలుగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అనంతరం బాధిత కార్మికుడి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సహకారాన్ని మర్చిపోలేమన్నారు. కార్మికుల పక్షాన నిలబడి సహాయం చేస్తున్న జిఎంఆర్ కు తామంతా రుణపడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రాజన్ సింగ్, ఆకుల శ్రీశైలం, పరిశ్రమ ప్రతినిధులు, బొందిలి సంక్షేమ సంఘం ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## దేశాభివృద్ధికి కృషి చేస్తా ప్రజాస్వామ్యంలో అధికార, ప్రతిపక్షాలు రెండూ అవసరమే సీపీ రాధాకృష్ణన్



ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 10

ఉపరాష్ట్రపతిగా విజయం తర్వాత సీపీ రాధాకృష్ణన్ కీలక వ్యాఖ్యలు– ప్రతీది రాజకీయం చేయొద్దని ప్రతిపక్షాలకు హితవు నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ (ఎన్డీఏ) అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ ఉపరాష్ట్రపతిగా ఎన్నికయ్యారు. మంగళవారం జరిగిన ఎన్నికల్లో ప్రతిపక్ష 'ఇండియా' కూటమి అభ్యర్థి జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డిపై 152 ఓట్ల తేడాతో ఆయన విజయం సాధించారు. ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం తన విజయంపై రాధాకృష్ణన్ మీడియాతో మాట్లాడారు. ఇది ప్రతి భారతీయుడి విజయంగా అభివర్ణించారు. ఉపరాష్ట్రపతిగా దేశ అభివృద్ధి కోసం కృషి చేస్తానని ప్రకటించారు. అందరం కలిసి కట్టుగా కృషి చేయాలన్నారు. ప్రధాని మోదీ సంకల్పం వికసిత భారత్ సాధించాలంటే ప్రతి విషయంలో రాజకీయాలు చేయకూడదన్నారు. అలాగే, ప్రజాస్వామ్యంలో అధికార పక్షం, ప్రతిపక్షం రెండూ సమానంగా అవసరమని, ఇవి ఒకే నాణానికి రెండు వైపులని వ్యాఖ్యానించారు.

## దగదర్తి' విమానాశ్రయానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ - రూ. 916కోట్లతో టెండర్లు



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 10

916కోట్లతో దగదర్తి విమానాశ్రయ మొదటి దశ పనులకు టెండర్లు – పీపీపీ విధానంలో చేపట్టాలనున్న రాష్ట్ర విమానాశ్రయాల అభివృద్ధి సంస్థ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటినుంచి అభివృద్ధి పరుగులు పెడుతోంది. ఏపీ బ్రాండ్ ఇమేజ్?ను తిరిగి తెచ్చేందుకు రాజధాని అమరావతితో పాటు రోడ్లు, రైలు, వాయు మార్గాలపై ప్రభుత్వం ప్రత్యేకంగా ఫోకస్ పెట్టింది. అందులో భాగంగానే నెల్లూరులోని దగదర్తి విమానాశ్రయం మొదటి దశ పనులను రూ.916 కోట్లతో ప్రభుత్వం చేపట్టనుంది. పీపీపీ విధానంలో దీనిని చేపట్టాలని రాష్ట్ర విమానాశ్రయాల అభివృద్ధి సంస్థ లిమిటెడ్ (ఏపీఏడీసీఎల్) నిర్ణయించింది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో విమాన సేవలు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు దగదర్తి దగ్గర గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయాన్ని నిర్మిస్తోంది. జిల్లాలో పారిశ్రామికంగా, పర్యాటకంగా జరిగే కార్యకలాపాలతో విమానాశ్రయం నుంచి ప్రయాణీకులు, సరకు రవాణా బాగా పెరుగుతుందని ఏపీఏడీసీఎల్ అంచనా వేసింది. దీనివల్ల కడప, నెల్లూరు, చిత్తూరు, అన్నమయ్య, తిరుపతి జిల్లాల ప్రజలు, పరిశ్

## అతిసారతో విద్యార్థి మృతి

రేగిడి : రేగిడి మండలం అంబాడ పాఠశాలలో 1వతరగతి చదువుతున్న ముడిదాన కిరణ్ (6) బుధవారం అతిసారతో మృతి చెందాడు. రెండురోజులుగా అతిసార బాధపడుతున్నాడు. బుధవారం రాజాం ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. అందరితో సరదాగా ఉంటూ ఆటపాటలతో ఆరించిన విద్యార్థి అకాల మరణం చెందడంతో తల్లిదండ్రులు జోగి నాయుడు, సత్యవతి జీర్ణించుకోలేక పోతున్నారు. వీరికి ఇద్దరు కుమారులు కాగా, చిన్న కుమారుడు కిరణ్. విద్యార్థి మృతి పట్ల ఎంఇఒ మడిదాన వరప్రసాద రావు, పాఠశాల హెచ్ఎం ఎం.సత్యం నాయుడు, తోటి ఉపాధ్యాయులు విచారం వ్యక్తం చేశారు.

## ఆడిటర్‌గా వచ్చి.. రూ.2.50 కోట్ల బంగారంతో ఉడాయించాడు!



ఏలూరు జిల్లా నివాస్ న్యూస్ సెప్టెంబర్ 10

ఏలూరు జిల్లా చింతలపూడి ఫైనాన్స్ కంపెనీలో భారీ చోరీ ఆడిటర్‌గా పరిచయం చేసుకుని మోసగించిన వ్యక్తి సుమారు రూ. 2.50 కోట్ల విలువైన బంగారం అపహరణ కొబ్బరినీళ్ల కోసం సిబ్బందిని బయటకు పంపి చోరీ నిందితుడి కోసం జిల్లావ్యాప్తంగా ముమ్మర గాలింపు ఆడిటింగ్ కోసం వచ్చానని నమ్మించి, సిబ్బంది కళ్లుగప్పి ఏకంగా రెండున్నర కోట్ల రూపాయల విలువైన బంగారంతో ఉడాయించాడో కేటుగాడు. సినిమాను తలపించే ఈ భారీ మోసం ఏలూరు జిల్లా చింతలపూడిలో వెలుగుచూసింది. ప్రధాన కార్యాలయం నుంచి ఆడిటర్‌గా వచ్చిన వ్యక్తి చేసిన ఈ పని స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.

వివరాల్లోకి వెళితే.. చింతలపూడిలోని కనకదుర్గ గోల్డ్ ఫైనాన్స్ సంస్థకు మంగళవారం ఉదయం 11 గంటల సమయంలో వడ్లమూడి ఉమామహేశ్ అనే వ్యక్తి వచ్చాడు. తాను విజయవాడ హెడ్ ఆఫీస్ నుంచి ఆకస్మిక తనిఖీ కోసం వచ్చానని, ఆడిటర్‌నని బ్రాంచ్ మేనేజర్ యాదాల ప్రవీణ్ కుమార్, క్యాషియర్ అమృతాల ఆశను నమ్మించాడు. ఖాతాదారుల తాకట్టు బంగారం ప్యాకెట్లను పరిశీలించాలని ఆదేశించాడు. దీంతో సిబ్బంది స్ట్రాంగ్ రూమ్‌లో ఉన్న 380 బంగారు ఆభరణాల

## ఏసీ పేలి ముగ్గురు మృతి ఏసీలు ఎందుకు పేలుతాయి? ఏసిఉన్నప్రతిఒక్కరు మస్ట్‌గా తెలుసుకోండి




హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 10

ఉత్తర్‌ప్రదేశ్‌లోని ఫరీదాబాద్‌లో గల గ్రీన్ ఫీల్డ్ కాలనీలో సోమవారం తెల్లవారుజామున ఎయిర్ కండిషనర్ పేలి ఒక కుటుంబంలోని ముగ్గురు సభ్యులు ప్రాణాలు కోల్పోయారు . ఈ సంఘటన జరిగినప్పుడు బాధితులు, భర్త, భార్య, వారి చిన్న కుమార్తె తమ ఇంటి రెండవ అంతస్తులో నిద్రిస్తున్నారు. వారి కుమారుడు ప్రాణాలతో బయటపడ్డాడు కానీ చికిత్స పొందుతూ ఆసుపత్రిలో ఉన్నాడు. ఈ భయంకరమైన ప్రమాదం మరోసారి ఎయిర్ కండిషనర్లు మంటల్లో చిక్కుకునే ప్రమాదాల గురించి ఆందోళనలను రేకెత్తించింది. విద్యుత్ షార్ట్ సర్క్యూట్లు, ఏసీ వేడెక్కడం వల్ల అనేక కేసులు నమోదయ్యాయి. ముఖ్యంగా ఎయిర్ కండిషనర్లు క్రమం తప్పకుండా సర్వీస్ చేయకుంటే ఇలాంటి ప్రమాదాలు జరగవచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు. నిపుణులు ఏసీలను ఎక్కువసేపు, నిరంతరం ఉపయోగించడం ఒక ప్రధాన కారణమని అభిప్రాయపడుతున్నారు. వేడి నుంచి ఉపశమనం పొందేందుకు చాలా మంది తమ యూనిట్లను రాత్రంతా, కొన్నిసార్లు వర్షాకాలంలో కూడా నడుపుతూ ఉంటారు. ఈ నిరంతర ఆపరేషన్ కంప్రెసర్‌పై అపారమైన ఒత్తిడిని కలిగిస్తుంది,

## నేపాల్ లో చిక్కుకున్న తెలుగువారిని సురక్షితంగా వెనక్కి తీసుకురావడమే ఏకైక అజెండా

**వివిధ శాఖల ఉన్నతాధికారులతో సచివాలయం ఆర్టీజీఎస్ కేంద్రంలో మంత్రి లోకేష్ సమీక్ష**
**తెలుగువారి సమాచారం సేకరణ, వారి భద్రతపై అధికారులకు దిశానిర్దేశం**
**తెలుగువారితో ఫోన్, వీడియో కాల్ ద్వారా మాట్లాడిన మంత్రి లోకేష్**
**ధైర్యంగా ఉండాలని, రాష్ట్రానికి సురక్షితంగా తీసుకువస్తామని భరోసా**

అమరావతి నివాస్ న్యూస్



సెప్టెంబర్ 10 అమరావతిః నేపాల్ లో చిక్కుకున్న తెలుగువారిని సురక్షితంగా వెనక్కి తీసుకరావడమే ఏకైక అజెండా అని, ఈ మేరకు అధికారులు సమన్వయంతో వ్యవహరించి అవసరమైన చర్యలు యుద్ధప్రాతిపదికన చేపట్టాలని విద్య,ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఆదేశించారు. నేపాల్ లో నెలకొన్న సంక్షోభం నేపథ్యంలో ఆ దేశంలో చిక్కుకున్న తెలుగువారిని సురక్షితంగా రాష్ట్రానికి తీసుకురావడంపై సచివాలయంలోని ఆర్టీజీఎస్ కేంద్రంలో ఏపీ భవన్, వివిధ శాఖల ఉన్నతాధికారులతో విద్య, ఐటీ, ఆర్టీజీ శాఖల మంత్రి నారా లోకేష్ సమీక్షించారు. నేపాల్ లో ఇప్పటివరకు 215 మంది తెలుగువారు చిక్కుకున్నట్లు సమాచారం ఉందని ఈ సందర్భంగా అధికారులు వివరించారు. వీరంతా నేపాల్ లోని వివిధ ప్రదేశాల్లో సురక్షితంగా ఉన్నారని, వీరితో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిపారు. నేపాల్ లోని బఫాల్, సిమిల్ కోట్, పశుపతి నగరం, పింగలస్థాన్ లో వీరంతా ఉన్నారని వివరించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. నేపాల్ లో చిక్కుకున్న తెలుగువారిని వివిధ మార్గాల ద్వారా సంప్రదించి.. కంట్రోల్ రూమ్ ద్వారా ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలి. వారికి ఆహారం, భద్రతకు సంబంధించి ప్రతి రెండు గంటలకు ఒకసారి మానిటరింగ్ చేయాలి. నేపాల్ లో చిక్కుకున్న తెలుగువారు రాష్ట్రంలోని ఏయే ప్రాంతాలకు చెందిన వారు, వారి సమగ్ర వివరాలతో కూడిన సమాచారాన్ని సిద్ధం చేయాలని ఆదేశించారు. ప్రత్యేక కాల్ సెంటర్, వాట్సాప్ నెంబర్లను అందుబాటులో ఉంచాలని, కలెక్టర్ల ద్వారా పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని ఆదేశించారు. నేపాల్ లో చిక్కుకున్న పలువురు తెలుగువారితో మంత్రి లోకేష్ ఫోన్, వీడియో కాల్ ద్వారా మాట్లాడి వారిలో భరోసా నింపారు.

నేపాల్ లో చిక్కుకున్న విశాఖకు చెందిన సూర్యప్రభతో వీడియో కాల్ మాట్లాడిన మంత్రి లోకేష్

సమీక్ష సందర్భంగా నేపాల్ లో చిక్కుకున్న పలువురు తెలుగువారితో మంత్రి నారా లోకేష్ ఫోన్, వీడియో కాల్ ద్వారా మాట్లాడారు. ఈ సందర్భంగా విశాఖకు చెందిన సూర్యప్రభతో మాట్లాడిన మంత్రి లోకేష్.. నేపాల్ లో పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఎక్కడ ఉన్నారు, ఎలా ఉన్నారని, అక్కడ అందుబాటులో ఉన్న సౌకర్యాలపై మంత్రి వాకబు చేశారు. తాము ముక్తినాథ్ దర్శనానికి వెళ్లి నేపాల్ లో చిక్కుకుపోయామని, ప్రస్తుతం ఓ హోటల్ లో సురక్షితంగా ఉన్నామని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... మీరు ఎక్కడైతే ఉన్నారో అక్కడే ఉండాలని, బయటకు రావొద్దని, ప్రతి రెండు గంటలకు అధికారులు మీతో సంప్రదిస్తారని భరోసా ఇచ్చారు. కేంద్రంతో మాట్లాడి ప్రత్యేక విమానాల ద్వారా రాష్ట్రానికి సురక్షితంగా తీసుకువస్తామని వారిలో ధైర్యం నింపారు.

## ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఫొటోల వివాదం తొలగించాలంటూ హైకోర్టులో పిల్

ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్



సెప్టెంబర్ 10ప్రభుత్వ కార్యాలయాల్లో పవన్ కల్యాణ్ చిత్రపటాలను ప్రదర్శిస్తున్నారంటూ హైకోర్టులో పిల్ – చిత్రపటాలు తొలగించాలంటూ పిటిషనర్ అభ్యర్థన చట్టబద్ధమైన అనుమతి లేకుండా ఆంధ్రప్రదేశ్‌లో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చిత్రపటాలను ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రదర్శిస్తున్నారన్న ఆరోపణలతో హైకోర్టులో పబ్లిక్ ఇంటరెస్ట్ లిటిగేషన్ (పిల్) దాఖలైంది. చట్టబద్ధమైన అనుమతి లేకుండా ఇటువంటి చర్యలు జరుగుతున్నాయని పిల్‌లో పేర్కొన్నారు. పిల్ దాఖలు చేసిన వ్యక్తి వివరాలు: ఈ పిల్‌ను రైల్వే విశ్రాంత ఉద్యోగి, విజయవాడకు చెందిన వై. కొండలరావు దాఖలు చేశారు. ఆయన తన పిటిషన్‌లో ప్రభుత్వ కార్యాలయాల్లో చిత్రపటాలను ప్రదర్శించడంపై ప్రభుత్వం ఇప్పటివరకు ఎలాంటి నిర్దిష్ట విధానం రూపొందించలేదని స్పష్టం చేశారు. చిత్రపటాల ప్రదర్శన విషయంలో ప్రభుత్వం నిర్దిష్ట విధానాన్ని తీసుకొచ్చేంత వరకు పవన్ కల్యాణ్ ఫోటోలను తొలగించేలా ఆదేశించాలని కోరారు.ప్రతివాదుల జాబితా: ఈ కేసులో సాధారణ పరిపాలనశాఖ ముఖ్య కార్యదర్శి, సహాయ కార్యదర్శి, సమాచార, పౌరసంబంధాలశాఖ డైరెక్ట

## జూబ్లీ హిల్స్ బై ఎలక్షన్.. బరిలో గోపీనాథ్ సతీమణి?

**సునీతకే బీఆర్ఎస్ టికెట్?**
**టికెట్ ఆశించిన విష్ణువర్ధన్ రెడ్డి, పువ్వాడ**
**సునీత వైపే మొగ్గు చూపుతున్న గులాబీ పార్టీ**
**ఇవాళ డివిజన్ల వారీగా ఇన్ చార్జిలను ప్రకటించిన కేటీఆర్**

హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 10

జూబ్లీహిల్స్ బై ఎలక్షన్ లో దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ సతీమణి సునీత బరిలోకి దిగనున్నారు. ఆమె పేరును బీఆర్ఎస్ పార్టీ దాదాపు ఖరారు చేసినట్టు తెలుస్తోంది. ఇక్కడి నుంచి మాజీ ఎమ్మెల్యే , దివంగత పీజేఆర్ తనయుడు విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ మంత్రి పువ్వాడ అజయ్, రావుల శ్రీధర్ రెడ్డి టికెట్ ఆశించారు. ఈ ఎన్నికను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న గులాబీ పార్టీ సిట్టింగ్ ఎమ్మెల్సీ నేతృత్వంలో ఓ టీమ్ తో సర్వే చేయించారని సమాచారం. దీనిని అత్యంత పకడ్బందీగా నిర్వహించారని తెలుస్తోంది. ఇందులో ప్రధానంగా అభ్యర్థి ఎవరైతే బాగుంటుందనే ప్రశ్న ఉన్నట్టు సమాచారం. పలు సర్వేలను క్రోడీకరించుకొని సునీతకే చాన్స్ ఇవ్వాలని పార్టీ అధినాయకత్వం నిర్ణయానికి వచ్చినట్టు తెలుస్తోంది. సానుభూతి సెంటిమెంట్ కూడా కలిసి వస్తుందని పార్టీ భావిస్తోందని పార్టీకి చెందిన ఓ కీలక నేత వెల్లడించారు. ఇవాళ తెలంగాణ భవన్ లో నిర్వహించిన సమావేశానికి సునీతను ఆహ్వానించారు. ఆమె సమక్షంలోనే జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక సన్నాహక సమావేశం నిర్వహిస్తున్నారు. ఇటీవల జరిగిన ఓ మీటింగ్ లోనూ మాజీ మంత్రి తలసాని ఇదే విషయాన్ని వెల్లడించారు. సునీత బరిలోకి దిగబోతున్నారని, ఆమెను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

ఆరు డివిజన్లకు ఇన్ చార్జిల నియామకం

జూబ్లీ హిల్స్ సెగ్మెంట్ పరిధిలో ఆరు డివిజన్లున్నాయి. గులాబీ పార్టీ వాటికి ఇన్ చార్జిలను నియమించింది. రహమత్ నగర్ కు తక్కెళ్ల పల్లి రవీందర్ రావును, యూసూఫ్ గూడాకు పోచం పల్లి శ్రీనివాస్ రెడ్డి, బోరబండ




కు వివేక్ గౌడ్ ను, షేక్ పేటకు దాసోజు శ్రీవణ్? ను, వెంగళరావు నగర్ కు సుధీర రెడ్డిని, ఎర్రగడ్డకు మాధవరం కృష్ణారావును నియమించారు. వీళ్లంతా సమిష్టిగా పార్టీ గెలుపుకోసం కృషి చేయాలని సూచించడం గమనార్హం.

ఇప్పటికే కూతుళ్ల ప్రచారం

మాగంటి సునీతను గెలిపించాలని కోరుతూ ఆమె కూతుళ్లు మాగంటి అక్షర, మాగంటి దిశిర విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. రహమత్ నగర్ డివిజన్ లో ఇంటింటికీ వెళ్లి తమ తల్లికి ఓట్లు వేయాలని అభ్యర్థిస్తుండటం విశేషం. ఇదే క్రమంలో సోషల్ మీడియాలోనూ పోస్టులు పెడుతున్నారు.

త్వరలో కేసీఆర్ అభ్యర్థిని ప్రకటిస్తారు: కేటీఆర్

జూబ్లీహిల్స్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి ఎవరనేది త్వరలోనే పార్టీ చీఫ్ కేసీఆర్ ప్రకటిస్తారని వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. ఇవాళ తెలంగాణ భవన్ లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీ విజయానికి అంతా సమిష్టిగా కృషి చేయాలని కోరారు. ఈ సమావేశానికి టికెట్ ఆశిస్తున్న వారిలో కేవలం మాగంటి సునీత మాత్రమే రావడం కొసమెరుపు.

## సూపర్ సిక్స్ సూపర్ హిట్ అనంతపురం సభ

అనంతపురం జిల్లా నివాస్ న్యూస్ సెప్టెంబర్ 10 కళ్యాణ దుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు కూటమీ ప్రభుత్వంలోనే రోడ్ల అభివృద్ధి–అమిలినేని సురేంద్ర బాబు కూటమీ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే గుంతల రోడ్ల మరమ్మత్తులకు రూ.900 కోట్లు విడుదల చేసింది. రాష్ట్రంలో అనేక హైవే రోడ్లు సైతం అభివృద్ధి చేసింది. సూపర్ సిక్స్ సూపర్ హిట్ బహిరంగ సభ అనంతపురంలో నిర్వహించడం చాలా ఆనందకరం వైసీపీ ప్రభుత్వం రోడ్లను కనీసం పట్టించుకోలేదు. దాని వలన అనేక రోడ్ ప్రమాదాలు జరిగి అనేక కుంటుంబాలాల్లో చీకటీ నెలకొంది రాయదుర్గం చాలా వెనుక పడిన ప్రాంతం... తమ ప్రాంతంలోని మిగిలిన రోడ్లను అభివృద్ధి చేయాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు విజ్ఞప్తి చేస్తున్నాను. మా ప్రాంతంలో సుమారు 2వేల కిలోమీటర్ల విస్తీర్ణంలో గ్రామీణా రోడ్లు ఉన్నాయి. వాటిని అభివృద్ధి చేసి తమ ప్రాంతాన్ని ముందుకు తీసుకెళ్లాలి.




## దోచుకున్న సొమ్మునంతా కక్కిస్తాం పేదలకు అందిస్తాం




**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 10**

నల్గొండ కాళేశ్వరం ప్రాజెక్టు, ఈ– కారు రేస్, ధరణిలో దోచుకున్న సొమ్మునంతా కక్కిస్తాం... పేదలకు అందిస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ఇవాళ(బుధవారం) మీడియాతో మాట్లాడారు.. పక్క రాష్ట్రంలో మాజీ మంత్రులు ఎంపీ, ఎమ్మెల్యేలు అరెస్ట్ అవుతున్నారని తెలిపారు. ఇక్కడ అరెస్టులు లేవని పేర్కొన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని పూర్తిగా ఖూనీ చేస్తుందని ఆరోపించారు. రాజకీయ కక్ష సాధింపు చర్యలకు తాము పాల్పడమని, చట్ట ప్రకారమే అన్ని జరుగుతాయని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. కమిటీల ప్రకారమే నిర్ణయాలు ఉంటాయని, ఒక్కో కమిటీ రిపోర్ట్ వచ్చాక దోషులపై చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.ఎఫ్ –1 రేసులో క్యాబినెట్ తీర్మానం లేకుండా విదేశీ కంపెనీలకు ఇవ్వడం..ఎలక్టోరల్ బాండ్లు బీఆర్ఎస్ పార్టీకి వచ్చినట్టు ఆధారాలు ఉన్నప్పుడు ఎవరు ఆపినా వారి అరెస్టులు ఆగవని ఆయన స్పష్టం చేశారు.

## డ్రోన్ల నిఘా నీడలో అనంతపురం సూపర్ సిక్స్ సూపర్ హిట్ విజయోత్సవ సభ కోసం 55 డ్రోన్లతో నిఘా





**అనంతపురం జిల్లా నివాస్ న్యూస్ సెప్టెంబర్ 10**

ఈ సభ కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 250 నూతన కెమేరాలతో కలుపుకుని ఇదివరకే ఉన్న నగరంలో 400 సిసికెమేరాలు వినియోగం శాంతిభద్రతలు, ట్రాఫిక్ నియంత్రణ, మాబ్ కంట్రోల్, నేర నియంత్రణ, తదితరాలపై ప్రధాన దృష్టి రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా ఐ.పీ.ఎస్.ఆదేశాలు జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఐ.పి. ఎస్ పర్యవేక్షణలో రంగంలోకి సుశిక్షితులైన డ్రోన్ ఆపరేటర్లు సభాస్థలి, వేదిక, హెలీప్యాడ్ , ప్రముఖులు పర్యటించే రహదారులు/ప్రదేశాలు, పార్కింగ్ స్థలాలు, డైవర్షన్ పాయింట్స్, సభకు వచ్చి వెళ్లే రహదారులు... ఇలా అన్ని కోణాల్లో కవర్ చేస్తూ డ్రోన్లు ఎగురవేయనున్న పోలీసు సిబ్బంది... విజయోత్సవ సభ పూర్తిగా కవరయ్యేలా సిసికెమెరాలు ఏర్పాటువీటితో పాటు నగరంలో మరియు విజయోత్సవ సభ దారుల్లో ట్రాఫిక్ పరిస్థితులు ఎప్పటికప్పుడు సమీక్షించి తదనుగుణంగా చర్యలు తీసుకునేలా ప్రణాళికాబద్ధమైన చర్యలు చేపట్టిన పోలీసుశాఖడ్రోన్లు, సిసికెమేరాల పనితీరు మరియు పర్యవేక్షించి తదనుగుణంగా క్షేత్రస్థాయిలో చర్యలు చేట్టేలా అప్రమత్తం చేసేందుకు సభా ప్రాంగణంలో ప్రత్యేకంగా కమాండ్ కంట్రోల్ ఏర్పాటు... సదరు విభాగానికి ఇన్చార్జి అధికారిగా డి.ఐ.జి శ్రీ సత్య ఏసుబాబుగారు.

## కాలినడకన తిరుమలకు చేరుకున్న టీటీడీ నూతన ఈవో అనిల్ కుమార్ సింఘాల్.



**తిరుమల నివాస్ న్యూస్ సెప్టెంబర్ 10**

టీటీడీ ఈవోగా బాధ్యతలు స్వీకరించనున్న ఈవో సింఘాల్. భక్తుల నుంచి సూచనలు, సలహాలు స్వీకరించిన అనిల్ కుమార్ సింఘాల్. 1984లో మొదట తిరుమలకు కుటుంబంతో పాటు వచ్చాను. స్వామి దర్శనం కోసం ఏడు గంటలు ఎదురుచూసి దర్శనం చేసుకున్నా. సామాన్య భక్తుడిగా దర్శనం చేసుకున్నప్పుడు సామాన్యుల బాధలు తెలిశాయి. చిత్తూరు జాయింట్ కలెక్టర్ గా ఉన్నప్పుడు విధుల్లో భాగంగా తరచూ తిరుమల దర్శనానికి వచ్చా అనిల్ కుమార్ సింఘాల్

## యూరియా సరఫరా (పంపిణీ) పై సమీక్షా సమావేశం

### జిల్లా కలెక్టర్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్.



**మహబూబాబాద్ జిల్లా సెప్టెంబర్ 10 (నివాస్ న్యూస్)**

బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో రెవెన్యూ కె. అనిల్ కుమార్, వ్యవసాయ, సహకార, అన్ని మండలాల ప్రత్యేక అధికారులు, తాహసిల్దార్లతో ఇప్పటివరకు జరిగిన, రేపటి నుండి జరగబోయే యూరియా సరఫరా (పంపిణీ) పై తీసుకుంటున్న చర్యలు, స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించబడుతున్న వివిధ అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఏర్పాటుచేసిన కేంద్రాల ద్వారా రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా యూరియా పంపిణీ కోసం పకడ్బందీ చర్యలు తీసుకోవడం జరిగిందని, ఇప్పటివరకు 25, వేల 800 మెట్రిక్ టన్నుల యూరియాను సరఫరా చేసామని, రేపు, రానున్న రోజుల్లో వచ్చే యూరియా సమాచారం క్షేత్రస్థాయిలో ముందస్తు గా రైతులకు అందించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు, ప్రతి కేంద్రంలో రైతులకు కావాల్సిన త్రాగునీరు, టెంట్లు సౌకర్యాలు కల్పించాలని, అదనపు యూరియా కొనుగోలు కేంద్రాల కోసం సంబంధిత అధికారులతో కలిసి ప్రతిపాదనలు సమర్పించాలని, పూర్తిస్థాయిలో సిబ్బంది ఉదయమే కేంద్రాలకు వెళ్లి వచ్చిన యూరియాను వేగంగా పారదర్శకంగా ఆన్లైన్, మిషన్ ద్వారా నమోదు చేసి అమ్మకాలు కొనసాగించాలని, ఎట్టి పరిస్థితుల్లో రైతులకు ఇబ్బందిలు కలిగిస్తే సంబంధిత వారి పై శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఇప్పటివరకు స్వచ్ఛభారత్ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కార్యక్రమంలో భాగంగా కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేయాలని శాఖల వారీగా సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో జెడ్పి సీఓ పురుషోత్తం, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, డీఏవో విజయనిర్మల, డిసిఓ వెంకటేశ్వర్లు, బీసీ వెల్ఫేర్ అధికారి నరసింహస్వామి, జిల్లాలోని అన్ని మండలాల ప్రత్యేక అధికారులు, వ్యవసాయ సహకార , తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాల లో ఏకరూప టీ షర్ట్స్ పంపిణీ. డిఇఓ దక్షిణామూర్తి

### కురవి,సీరోల్ మండల విద్యాశాఖ అధికారులు



**కురవి సెప్టెంబర్ 10(నివాస్ న్యూస్):**

తెలుగు సమితి అఫ్ నేబ్రాస్కా స్ఫూర్తి ఎడ్యుకేషన్ రూరల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో ఒడ్డెటి భాగ్యమ్మ జ్ఞాపకార్ధము వారి భర్త రిటైర్ ఫిజికల్ డైరెక్టర్ ఒడ్డెటి వెంకటయ్య కుమార్తె ఒడ్డెటీ ఝాన్సీ , అల్లుడు బిక్షపతి చేతుల మీదగా కురవి మండల ప్రాథమిక పాఠశాల నందు ఏకరూప టీ షర్ట్స్ పంపిణీ 110 మంది విద్యార్థుల కు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి దక్షిణామూర్తి హాజరైనారు. ముఖ్యఅతిథి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు ఇలాంటి కార్యక్రమాలు చేయడం చాలా సంతోషం,మనమే కాకుండా మనతో పాటు మన వారిని అందరూ పైకి తీసుకురావాలని కోరారు.సభాధ్యక్షులు ఉప్పలయ్య మాట్లాడుతూ స్ఫూర్తి ఫౌండేషన్ వారు ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులపై చూపించే ఔదార్యానికి కృతజ్ఞతలు తెలిపారు.స్ఫూర్తి ఎడ్యుకేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు రామసహాయం శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ దాతలు ఒడ్డేటి వెంకటయ్య,ఝాన్సీ, బిక్షపతి సహాయాన్ని కొనియాడుతూ, విద్యార్థుల తల్లితండ్రులు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద నిరుపేద విద్యార్థులకు సహకారం అందుంచుటకు సంస్థ పని చేస్తుంది అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలకు బుధవారము, శనివారము వేసుకునే విధంగా ప్రోత్సహించాలనే సదుద్దేశంతో ప్రవేట్ పాఠశాల దీటుగా ఉండాలనె ఉద్దేశంతో ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు ఉండే విధంగా ఏకరూప టీ షర్ట్స్ లు అందివ్వడం జరగింది అని అన్నారు. ఈ కార్యక్రమములో జిల్లా సైన్స్ అధికారి అప్పారావు, కురవి మండల విద్యాశాఖ అధికారి బాలాజీ సీరోల్ మండల విద్యాశాఖ అధికారి లచ్చిరామ్ ఫైనాన్స్ అండ్ ఆడిట్ ఆఫీసర్ బి.శంకర్ స్ఫూర్తి ఎడ్యుకేషన్ ప్రధానకార్యదర్శి మేకల కృష్ణయ్య, వెంకటరాజు, లక్ష్మి దేవి, రంగనయకి పాఠశాల ఉపాధ్యాయలు,విద్యార్ధిని విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా సిమ్స్ చర్చి 150 వసంతాల వేడుకలు

విజయనగరంకోట : నగరంలోని సిమ్స్ మెమోరియల్ బాప్టిస్ట్ చర్చి 150 వసంతాల వేడుకలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. వందలాదిగా తరలివచ్చిన క్రైస్తవ భక్తులతో చర్చి ఆవరణలో జయ జయ ధ్వానాలతో వేడుకల ర్యాలీ నిర్వహించారు. అనంతరం రాజమండ్రి బిషప్ ఆర్థర్ ప్రసాద్ ప్రార్థన చేస్తూ 150 వసంత వేడుక జ్ఞాపిక పలకాలను ఆవిష్కరించారు. అనంతరం ఆలయంలో క్రైస్తవ మహాసభలను ప్రార్థనతో ప్రారంభించారు. ఈ వేడుకలకు ఎమ్మెల్యే పూసపాటి అధితి గజపతిరాజు ముఖ్య అతిథిగా హాజరై సిమ్స్‌చర్చితో తనకున్న అనుబంధాన్ని వివరించారు. మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే విజయనగరంలో సిమ్స్ చర్చ్ స్థాపించి 150 ఏళ్ళు పూర్తి కావడం సంతోషాన్ని కలిగిస్తుందని అన్నారు. సిమ్స్ స్థాపన ద్వారా విద్యాభివద్ధి కూడా జరిగి ఇక్కడి మిషనరీ పాఠశాల ద్వారా వేల మంది భావి భారత పౌరులు తీర్చిదిద్దబడ్డారని ప్రశంసించారు. అనంతరం ముఖ్య ప్రసంగీకులుగా రాజమండ్రి నుంచి విచ్చేసిన జాన్ వెస్లీ మహాసభలనుద్దేశించి ఉజ్జీవకరమైన వాక్య సందేశాన్ని అందించారు. కార్యక్రమంలో వై.ప్రభాకర్, సిమ్స్ జూబ్లీ కమిటీ చైర్మన్ ఎంఎ నాయుడు, సెక్రటరీ టి.ఆనందరావు, ట్రెజరరీ జి.సుగుణాకరరావు, కన్వీనర్ఆర్ఎస్ఎకుమార్,వర్షిప్ లీడర్ఆర్ఎస్ జాన్ పాల్గొన్నారు.

# టీటీడీ ఈవోగా రెండోసారి అవకాశం రావడం మరింత బాధ్యతను పెంచింది

## టీటీడీ ఈవోగా అనిల్ కుమార్ సింఘాల్ బాధ్యతల స్వీకరణ

**తిరుమల నివాస్ న్యూస్ సెప్టెంబర్ 10**

తిరుమల, 2025 సెప్టెంబర్ 10: టీటీడీ ఈవోగా రెండోసారి అవకాశం రావడంతో తనకు మరింత బాధ్యత పెరిగిందని శ్రీ అనిల్ కుమార్ సింఘాల్ అన్నారు. టీటీడీ ఈవోగా బుధవారం తిరుమల శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో టీటీడీ పూర్వపు ఈవో శ్రీ శ్యామలరావు నుండి ఆయన బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన శ్రీవారి ఆలయంలో టీటీడీ బోర్డు మెంబర్ సెక్రటరీ ఎక్స్ ఆఫీసియో గా కూడా ప్రమాణం చేశారు. వీరితో టీటీడీ అదనపు ఈఓ శ్రీ వెంకయ్య చౌదరి ప్రమాణం చేయించారు. స్వామివారి దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు నూతన ఈఓ కు వేదాశీర్వచనం చేశారు. ఆ తర్వాత అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి ఈవోకు శ్రీవారి ప్రసాదాలు, చిత్రపటం అందజేశారు.అనంతరం ఈవో ఆలయం ముందు మీడియాతో మాట్లాడుతూ టీటీడీ ఈవోగా రెండోసారి బాధ్యతలు స్వీకరించడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నారు. ఈ అవకాశాన్ని కల్పించినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలు తెలియజేశారు. మొదటిసారి మే 2017 నుంచి అక్టోబర్ 2020 వరకు – మూడు సంవత్సరాలు నాలుగు నెలలు సేవలందించే అవకాశం వచ్చిందని చెప్పారు. గత సంవత్సరం నుండి లడ్డు, అన్నప్రసాదాల క్వాలిటీ మెరుగుపడటంతో భక్తులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. భక్తుల నుండి ఫీడ్ బ్యాక్ సేకరించి సేవల నాణ్యతను పెంచేందుకు నిర్ణయాలు తీసుకుంటామని చెప్పారు. నిన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని కలిసి సలహాలు తీసుకోవడం జరిగిందన్నారు. దేవాలయ పవిత్రతను కాపాడేందుకు, సాధారణ భక్తులకు న్యాయం చేసేందుకు టెక్నాలజీ వినియోగంపై దృష్టి పెడతామని తెలిపారు. ఇతర రాష్ట్రాల రాజధానుల్లో కూడా వెంకటేశ్వరస్వామి దేవాలయాలు నిర్మించే ఆలోచన చేస్తున్నామని చెప్పారు. టీటీడీ అధికారులు ఎంతో చిత్తశుద్ధితో రాత్రింబవళ్లు కృషి చేసి ఉత్సవాలను విజయవంతం చేస్తున్నారని తెలిపారు. శ్రీవారి సేవకుల సేవలు మరింత విస్తరించే దిశగా ఆలోచన చేస్తున్నామనీ, ప్రపంచమంతా ఉన్న భక్తుల సూచనలు స్వీకరించి టీటీడీ



సేవలు మెరుగుపరుస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టీటీడీ జేఈవో శ్రీ వీరబ్రహ్మం, సీవీఎస్వో శ్రీ మురళీకృష్ణ, డిప్యూటీ ఈవోలు శ్రీ లోకనాథం, శ్రీ భాస్కర్, శ్రీమతి ప్రశాంతి, శ్రీ సోమన్నారాయణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

టీటీడీ చైర్మన్ ను మర్యాదపూర్వకంగా కలిసిన టీటీడీ ఈవో

టీటీడీ చైర్మన్ శ్రీ బీ.ఆర్.నాయుడును టీటీడీ ఈవో శ్రీ అనిల్ కుమార్ సింఘాల్ నూతనంగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా తిరుమలలోని టీటీడీ చైర్మన్ క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఈవోను చైర్మన్ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు శ్రీ భాను ప్రకాష్ రెడ్డి, శ్రీ నరేష్ పాల్గొన్నారు. టీటీడీ ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలిపిన పూర్వపు ఈవో టీటీడీ ఈవోగా పని చేసి బదిలీపై వెళ్లిన టీటీడీ పూర్వపు ఈవో శ్రీ జె.శ్యామలరావు తనకు విధి నిర్వహణలో సహకరించిన టీటీడీ అధికారులు, ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలియజేశారు. 14 నెలల కాలంలో తిరుమలలో ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చామని చెప్పారు. వచ్చే 25 ఏళ్ల పాటు స్వామివారి అన్న ప్రసాదం, లడ్డూ ప్రసాదం నాణ్యతలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. టీటీడీ ముఖ్య ప్రజా సంబంధాల అధికారిచే జారీ చేయబడింది.

# రాష్ట విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ స్ట్రోకింగ్ పాయింట్స్

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 10**

నేపాల్ రాజధాని ఖాట్మండులో చిక్కుకున్న 8మంది మంగళగిరి వాసులు. నేపాల్ లోని పశుపతి ఫ్రంట్ హెూటల్ లో తలదాచుకున్న మంగళగిరి వాసులు.మంగళగిరికి చెందిన మాచర్ల హేమసుందర్ రావు, దామర్ల నాగలక్ష్మితో వీడియో కాల్ లో మాట్లాడిన మంత్రి నారా లోకేష్. నిన్న తాము ప్రయాణిస్తున్న బస్సుపై ఆందోళనకారులు దాడి చేశారని తెలిపిన బాధితులు. ప్రస్తుతం పశుపతి ఫ్రంట్ హెూటల్ లో తమతోపాటు మరో 40మంది తెలుగువారు తలదాచుకున్నట్లు చెప్పిన మంగళగిరి వాసులు. ఖాట్మాండు ఎయిర్ పోర్టుకు కిలోమీటరు దూరంలో తాము తలదాచుకున్న హెూటల్ ఉందని చెప్పిన మంగళగిరి వాసులు. ఆందోళన చెందవద్దు... క్షేమంగా రాష్ట్రానికి తీసుకువస్తామని భరోసా ఇచ్చిన లోకేష్.

మంగళగిరివాసులతో రాష్ట్ర వైద్య మౌలిక సదుపాయాల సంస్థ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు టచ్ లో ఉంటారని తెలిపిన లోకేష్. ఎపి భవన్ అధికారి అర్జా శ్రీకాంత్, రాష్ట్రానికి చెందిన సీనియర్ అధికారులు కార్తికేయ మిశ్రా, ముఖేష్ కుమార్ మీనా, కోన శశిధర్, అజయ్ జైన్, హిమాన్షు శుక్లా,




జయలక్ష్మిలతో మంత్రి లోకేష్ సమీక్ష. ఇప్పటివరకు అందిన సమాచారం ప్రకారం 241మంది తెలుగువారు నేపాల్ లో చిక్కుకున్నట్లు మంత్రి లోకేష్ కు వివరించిన అధికారులు. సాధ్యమైనంత త్వరగా నేపాల్ చిక్కుకున్న ఎపి వాసులు రాష్ట్రానికి చేరుకునేలా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించిన లోకేష్. నిరంతరం భారత విదేశాంగ శాఖ అధికారులతో సంప్రదిస్తున్న ఎపి ఉన్నతాధికారులు.

# జీఎస్టీ పరిధిలోకి మద్యం.. నిర్మలా సీతారామన్ ఏమన్నారంటే?

### రాష్ట్రాల పరిధిలో మద్యంపై పన్ను
### తయారీపై ఎక్సైజ్ సుంకం, అమ్మకాలపై వ్యాట్ విధింపు
### రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు కీలక ఆదాయ వనరు

ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 10 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు కీలక ఆదాయ వనరుగా ఉన్న మద్యం అమ్మకాలను జీఎస్టీ పరిధిలోకి తీసుకురావాలనే చర్చ చాలాకాలంగా జరుగుతోంది. ఇటీవల కేంద్ర ప్రభుత్వం జీఎస్టీలో సంస్కరణలు చేపట్టి శ్లాబులను కుదించిన విషయం తెలిసిందే. దీంతో నిత్యావసర వస్తువుల ధరలు తగ్గి మధ్యతరగతి జీవులకు ఊరట లభిస్తుందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. ఈ క్రమంలోనే మద్యంను జీఎస్టీ పరిధిలోకి తీసుకురావాలన్న డిమాండ్ పై మంత్రి నిర్మలా సీతారామన్ స్పందిస్తూ.. ఆ విషయం పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వాల నిర్ణయమేనని స్పష్టం చేశారు. మద్యాన్ని జీఎస్టీ పరిధిలోకి చేర్చాలా వద్దా అనే విషయంపై రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ప్రభుత్వాలే నిర్ణయం తీసుకోవాలని చెప్పారు. ఈ విషయంలో తాను స్పందించేందుకు ఏమీలేదని తేల్చిచెప్పారు. ప్రస్తుత చట్టాల ప్రకారం..




మద్యం తయారీ, అమ్మకాలపై పన్ను విధించే అధికారం రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ప్రభుత్వాలకే ఉంది. మద్యం తయారీపై ఎక్సైజ్ సుంకం విధించడం, మద్యం అమ్మకాలపై వ్యాట్ ద్వారా రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ప్రభుత్వాలకు పెద్ద మొత్తంలో ఆదాయం సమకూరుతోంది. మరింత స్పష్టంగా చెప్పాలంటే మద్యం తయారీ, అమ్మకం ప్రభుత్వాలకు కీలక ఆదాయ వనరుగా మారింది. ఈ నేపథ్యంలో మద్యంను జీఎస్టీ పరిధిలోకి చేర్చితే రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ఆదాయానికి భారీగా గండిపడుతుంది. అందుకే ఈ ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వాలు తిరస్కరిస్తున్నాయి.